కంచి
ధర్మవరం
బెంగుళూరు
బెనారస్
పట్టుచీరలకు
లక్ష్మీ జనరల్ స్టోర్స్ గవర్నరుపేట విజయవాడ.2

Rged. No. M 1118

నంపుటం 47 సంచిక 334

# ఆంధ్రపత్రిక

FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO

శనివారం 11-3-1961 xxx THE ANDHRA PATRIKA - MADRAS 6 పుటలు 7 నయాపైసలు

కుష్ఠు సమస్త మేహ వ్యాధులకు
బొల్లి మొదటి నెలలో 40% నివారణ!!! 10% నివారణ!!
మా లెప్సిన్ అమోఘ ఔషధము!!!
వివరములకు: గుంధే రఘురామగుప్త
అమర జ్యోతి పార్మసీ మార్కాపురం కర్నూలు జిల్లా

# మంత్రివర్గ విస్తరణ, పార్టీ కార్యవర్గం ఎన్నికసమస్యలపై రాజీ

## చెరిసగం స్థానాలకు ఐదుగురు నాయకుల చర్చల్లో అంగీకారం

### రవాణా మంత్రి రాజీనామా వ్యవహారం 20-వ తేదీలోపుగా పరిష్కారం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 11: శాసనసభ కాంగ్రెస్ పక్షంలో సామరస్య సాధనకు ప్రారంభమైనకృషి ఫలోన్ముఖమైనదని, రేపు కార్యవర్గ ఎన్నిక ఏకగ్రీవంగా జరగగలదనీ విశ్వసనీయంగా తెలియవచ్చింది.

ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు పళ్ళంరాజు, ముఖ్యమంత్రి సంజీవయ్య, పబ్లిక్ వర్క్స్ మంత్రి సత్యనారాయణ రాజు, ఆర్థికమంత్రి బ్రహ్మానందరెడ్డి, మాజీ మంత్రి సుబ్బారెడ్డి రాత్రి దాదాపు అయిదుగంటలసేపు సమాలోచనలు జరిపారు. తత్ఫలితంగానే పైవిధమైన సమాధానం కుదిరిందిట.

వీరంతా ఇవ్వాళే మళ్ళీ సమావేశమై కార్యవర్గంలో ఎవరెవరు వుండవలసిందీ నిర్ణయించుకొంటారు. ఉభయ వర్గాలకూ రాజీ కుదిరించిన సంగతి ఇవ్వాళే శాసనసభ లాబీవర్గాలలో కొంతసంతోషాన్ని కలిగించింది.

కేంద్ర రెవెన్యూ పౌరవ్యవహారాల మంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డి ఢిల్లీ నుంచి ఇవ్వాళే ఇక్కడికి వచ్చారు. ఇక్కడ వీరివునికి ఇప్పుడు కుదిరినదన్న సామరస్యానికి మరింత దోహదం చేయటానికి కొంతివరకూ తోడ్పడవచ్చునని అభిజ్ఞవర్గాలవారు భావిస్తున్నారు.

**మంత్రివర్గ విస్తరణ**

ఒక్క కార్యవర్గ వ్యవహారంలోనే కాక, మంత్రివర్గ విస్తరణ విషయంలో కూడా ఉభయ వర్గాలకూ అంగీకారం కుదిరినట్లు తెలుస్తోంది.

శ్రీ పళ్ళంరాజు రాజీనామా వల్ల ఏర్పడిన ఖాళీలో ముఖ్యమంత్రి తమ చిత్తమొచ్చిన వారిని చేసుకొంటారనీ, శ్రీ సుబ్బారెడ్డి రాజీనామా వల్ల ఏర్పడిన ఖాళీనీ, మరో రెండు కొత్తమంత్రి పదవులనూ వ్యతిరేకులకు ఇవ్వగలరనీ అనుకొంటున్నారు.

మంత్రివర్గ విస్తరణ విషయంలో కూడా ఉభయ పక్షాలకు ఒప్పందం కుదిరినట్లు తెలుస్తున్నది.

కార్యవర్గంలోని స్థానాలను ఇరువర్గాలు చెరిసగం తీసుకొంటారనీ, ఉపాధ్యక్ష పదవులు రెండూ ఒక వర్గానికి వెడితే కార్యదర్శి పదవులు రెండూ మరొకవర్గానికి వెడతాయనీ తెలియవచ్చింది.

ముఖ్యమంత్రి ఇతివరకే మరి నలుగురు మంత్రులను వేసుకొనివ్వవలెనని అధిష్ఠానవర్గాన్ని అర్థించి వున్నారు. అయితే ఆదిలో అధిష్ఠానవర్గం అందుకు అనుమతించదని అనుకున్నా, సామరస్యసాధన దృష్ట్యానూ, రెండు మంత్రిపదవులు ఖాళీపడిన దృష్ట్యానూ మంత్రివర విస్తరణకు ఇప్పుడు అనుమతించవచ్చునని ఆశిస్తున్నారు.

పలుగురు కొత్త మంత్రులు వస్తే మొత్తం మంత్రులు 16 మంది అవుతారు. మొదట పద్నాలుగురు మంత్రులు వుండేవారు. శ్రీ సుబ్బారెడ్డి శ్రీ పళ్ళంరాజుల రాజీనామాలతో పన్నెండు మంది అయారు.

ప్రస్తుతం కుదిరిందనే ఒప్పందం వివరాలు తేలటంతోనే ముఖ్య మంత్రి అధిష్ఠాన వర్గానికి మళ్ళీ జాబు వ్రాసారనీ, వారి అనుమతి రాగానే కొత్తమంత్రుల పదవీ స్వీకారం జరుగుతుందనీ అనుకుంటున్నారు.

ఈ ఒప్పందంతో ఉభయపక్షాలు బహిరంగంగా పరస్పరం ఆరోపణలు చేసుకోవటంపోయి, కాంగ్రెసుపక్షం ఏకపక్షంగా వ్యవహరించగలదని వారు కులు ఆశిస్తున్నారు.

రవాణాశాఖ మంత్రి రాజీనామా విషయంలో ప్రధానమంత్రి వ్రాసిన ఉత్తరానికి ముఖ్యమంత్రి జవాబు వ్రాసి వున్నారనీ, దానికి సమాధానం కోసం నిరీక్షిస్తున్నామనీ ఈ వ్యవహారం కూడా గడువు 20 వ తేదీకి తేలిపోగలదనీ తెలుస్తోంది.

శ్రీ గోపాలరెడ్డి వచ్చిన కొంచెం సేపటిలోనే 'లేక్ వ్యూ' అతిథి గృహంలో రవాణా శాఖ మంత్రి పట్టాభిరామారావు కలుసుకొన్నారు. పిమ్మట శాసనసభా భవనానికి వెళ్ళి అక్కడ ముఖ్య మంత్రినీ, ఇతరులనూ కలుసుకొన్నారు.

### రేడియోలవల్ల విమానాలకు ప్రమాదం

లండన్, మార్చి 9: విమానాలలో ప్రయాణించేటప్పుడు ప్రయాణీకులు కాలక్షేపానికి రేడియోలు గానీ టేపురికార్డర్లను గానీ పెట్టుకొంటే ఆ విమానాలు ప్రమాదాలకు గురికాగల అవకాశాలు కలవని బ్రిటిష్ విమానయాన శాఖవారు నేడు హెచ్చరించారు.

విమానం ఇంజన్లో ఒకభాగంగా రేడియోకూడా వుంటుంది. చోదకుడు విమానం ఉనికి మనుకులు, వాతావరణం వగైరా తెలుసుకొనేందుకు ఆ రేడియో ఉపకరిస్తూ వుంటుంది. ప్రయాణీకులు వేరే రేడియోలు పెట్టుకొంటే విమానపు రేడియో యంత్రం పనికి అది విఘాతం కలిగించుతాయి. చోదకునికి అందకలవన సమాచారం సరిగా అందక విమానం తప్పుదారినిపడి ప్రమాదానికి గురి కావచ్చు.

## లావోస్ వైరివర్గాల మధ్య సమాధానం

### ఎన్నికలు జరిపేందుకు తాత్కాలిక ప్రభుత్వం ఏర్పడే అవకాశం

వాంటెన్, మార్చి 10:— లావోస్‌లో తాత్కాలిక ప్రభుత్వం నెలకొల్పి, ఎన్నికలు జరిపించేనిమిత్తం సర్వరాజకీయ పక్షాల సమావేశం ఒకటి తాము ఏర్పాటు చేయబోతున్నట్లు సౌవన్నఫౌమా, జనరల్ ఫౌమీనోసవాన్ ఇవాళ ప్రకటించారు.

తమ దేశంలో శాంతి, సామరస్యాలు తిరిగినెలకొనటానికి సంపూర్ణ తాటస్థ్య విధానమే ఏధానపాటిపదిక అని కూడా ఈ నాయకులిరువురూ అభిప్రాయం వెల్లడించారు.

సౌవన్నఫౌమా ప్రధాన మంత్రిగా వుండగా జనరల్ నోసవాన్ తిగురుబాటు చేయటం, దరిమిలాను నోసవాన్ రాజధాని వియంతియేన్ పట్టుకొని ఒక ప్రభుత్వాన్ని నెలకొల్పటం, అంతకు ముందే ఫౌమా ఆ దేశం వదిలి ఇక్కడికి వచ్చివేయటం, ఆ తర్వాత ఫౌమా తిరుపు వారమని చెప్పేవారికీ, నోసవాన్ పక్షస్థులకూ యుద్ధం చెలరేగటం తెలిసిన సంగతులే.

ఈ అంతర్యుద్ధాన్ని ఏదో విధంగా అంతం చేయాలనే వుద్దేశ్యంతో జనరల్ నోసవాన్ మరి ఇద్దరితో ఇక్కడికి వచ్చి సౌవన్నఫౌమాతో సమాలోచనలు జరిపారు. ఆదిరిమీదనే వారిరువురూ కలిసి పై విధంగా ప్రకటించారు. లావోస్‌లో అన్యదేశాలవారి జోక్యం వుండరాదనీ, ఆలాంటి జోక్యం లేకుండా చేసేందుకు తెలిమంతలూ పని చేయగల ఒక నిష్పాక్షిక సంఘాన్ని నెలకొల్పాలనీ కూడా ఉభయులూ అంగీకరించారు.

జనరల్ నోసవాన్ సౌవన్నఫౌమాతో సమాలోచనల అనంతరం విశ్రాంతియేన్ వెళ్ళి పోయారు. అక్కడి పత్రికలవారితో మాట్లాడుతూ నాంపెన్‌లో తమ సంప్రతింపులు సఫలమైనాయన్నారు. దేశంలో అన్నివర్గాలనూ కూడగట్టుకొని పరిపాలించగల రాజనీతిజ్ఞుడు ఒక్క సౌవన్నఫౌమాయేననీ, అందరూ కలిసి ఒక్కటిగా కృషిచేసే పిలుపిచ్చేందుకు తాము కాంక్షిస్తూ లోడ్డుపడితారనీ కూడా జనరల్ నోసవాన్ అన్నారు.

## తుంగభద్రపై చప్టా మంజూరు

### కేంద్ర అమోదానికై నిరీక్షణ: మంత్రి వెల్లడి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 10. యంత్రాలయం రైల్వేస్టేషను సమీపంలో తుంగభద్ర నదిపై చాల ఎత్తున ఒక చప్టా నంతెన నిర్మించే విషయమై కేంద్ర ప్రభుత్వం నుంచి సమాధానం కోసం ఎదురుచూస్తున్నామని పి. దుబ్బ, వ. డి. మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు నేడు శాసనసభలో శ్రీ టి. జి. తిమ్మయ్య శెట్టి ప్రశ్నకు బదులు చెప్పారు. ఇది హైదరాబాదు—బొంబాయిల మధ్య రాయచూరు మీదుగా చాల దగ్గర దారి అవుతుందని తెలిపారు. పథకం అమోదించి ఖర్చంతా భరించమని కేంద్రప్రభుత్వ కోరినట్లు వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వ సిఫార్సును కేంద్రం పరిస్కరించిందన్న వార్త తమకు తెలియదన్నారు.

శ్రీ డి. కె. సత్యారెడ్డి ప్రశ్నకు బదులు చెప్పుతూ కృష్ణానదిపై రాయచూరు వద్ద నంతెన నిర్మాణం వచ్చే ఏడాది జూన్ ఆఖరుకు పూర్తి కాగలదని ఆశిస్తున్నామన్నారు.

గద్వాల—రంగాపూరు మధ్య అప్రోచ్ రోడ్డు ఈ డిసెంబరు ఆఖరుకు పూర్తి కాగలదని చెప్పారు.

రంగారెడ్డిగూడెం వద్ద మల్లింపు మార్గం నిమిత్తం రు. 23236.57 న. పై. ఖర్చయినట్లు వెల్లడించారు. శ్రీ ఎం. మునుస్వామి (కృష్ణా జిల్లాధానిపుర్తా) గూడూరు నిమ్మలపాలెం (అప్రోచ్‌రోడ్డు) మళ్ళింపు పని ఇంకా పూర్తి కానప్పుడు ప్రారంభించారు.

శ్రీ రాజగోపాలనాయుడు ప్రశ్నకు బదులు చెబుతూ ఉప్పుటేరు వంతెన పేరువైపులా ఎప్రోచ్ నిర్మాణం దెబ్బతిన్నదనీ, తూములు సరిగా నిర్మించ కుండా రు. 50 వేలు నష్టపోయిందనీ, గ్రామస్థులు రోడ్డుపై మరమ్మతులు జరుగుతున్నవని, రాకపోకలు యథావిధిగా సాగుతున్నవని వెల్లడించారు.

కామన్వెల్త్ ప్రధానుల సభలో పాలొనేందుకు లండన్‌కు ప్రయాణమై బిర్లుతూ విమానాశ్రయంవద్ద కేంద్రమంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రితో కరచాలనంచేస్తున్న ప్రధాని నెహ్రూ. వ్యవసాయమంత్రి శ్రీ పాటిల్ నుకూడా చిత్రంలో చూడవచ్చు

## అంగోలాపై చర్చ: మండలి సమ్మతి

### పరిస్థితి ఏక్షణంలోనైనా 'భగ్గు'మనవచ్చని రష్యా హెచ్చరిక: చర్చ అశాస్త్రీయమని పోర్చుగల్ వాదం

సమితి కార్యాలయం (న్యూయార్క్), మార్చి 11: పశ్చిమాఫ్రికాలోని పోర్చుగీస్ వలసప్రాంతమైన అంగోలా పరిస్థితిని గురించి చర్చించటానికి భద్రతామండలి నేడు ఆమోదించింది.

అంగోలా అంశాన్ని మండలి అజెండాలో ఉదహరించాలన్న లైబీరియా అభ్యర్థనను భద్రతామండలిలోని మొత్తం 11 మంది సభ్యులలోను ఏడుగురు తాము బలపరుస్తున్నామనో లేక కనీసం యీ అభ్యర్థనను ప్రతిఘటించటం లేదనో సూచించారు.

వోటింగు ఏదీ లేకుండానే మండలి అజెండాను ఆమోదించింది.

నేటి సమావేశంలో సోవియట్ ప్రతినిధి మాట్లాడుతూ అంగోలాలో ఒక ప్రతిష్ఠంభనే గనుక ఏర్పడితే అక్కడి పరిస్థితి భగ్గు మంటుందనీ దానివల్ల ఆఫ్రికా శాంతికి ముప్పు తటస్థిస్తుందనీ హెచ్చరించారు.

లైబీరియా అభ్యర్థనను అజెండాలో వ్రాయటం, కేవలం అశాస్త్రీయం మాత్రమే కాకుండా శుద్ధ అసంబద్ధమైన పని అని పోర్చుగీస్ ప్రతినిధి పీవార్ గారిన తేలియజేశారు.

అంగోలా వ్యవహారాన్ని పరిశీలించటంలో మండలి చేసుకున్న పని న్యాయమైనదని తెలిపే అంశం ఏదీ సమితి నియామావళిలో లేదని ఆగడ అన్నారు.

అమెరికా ప్రతినిధి శ్రీ అడ్లాయ్ స్టీవెన్‌సన్ నేటి మండలి సమావేశానికి ప్రప్రథమంగా అధ్యక్షత వహించారు. ఈమాసం అంతా వీరే అధ్యక్షులుగా ఉంటారు.

క్రిందటిమాసం అంతా మహా అపాధారణమైన పరిస్థితులలో మండలి సమావేశాలు జరిగాయనీ శ్రీ స్టీవెన్‌సన్ అధ్యక్షతహయాములో అంతా ప్రశాంతంగా జరిగి పోగలదనే ఆశిస్తున్నాననీ బ్రిటిష్ ప్రతినిధి పేర్కొన్నారు.

పిమ్మట లైబీరియా ప్రతినిధి శ్రీ జార్జ్ పడ్మోర్ తమ తీర్మానాన్ని ప్రవేశపెడుతూ ఆఫ్రికా పశ్చిమ కోస్తాలోని అంగోలాలో ప్రజలు జీవయాత్రి సాగిస్తున్న పరిస్థితులు మానవమర్యాదకే భిందకరంగా ఉన్నాయన్నారు.

క్రిందటి నెలలో అంగోలాలో జరిగిన సంఘటనలను గూడా ఆయన యీ సందర్భంలో ప్రస్తావించారు. గతిమాసం అక్కడ అనేకమంది ఆఫ్రికన్లు నిహతులు కావటం యింకా అనేకమంది గాయపడటం జరిగిందనీ యీ లెఖ్ఖలు కేవలం కూంపరిహితమైన అస్థిపంజరాలనీ చరిత్ర యింకా ఎక్కువ ఆధారాలలో వాటికి ఒక రూపాన్ని సవరించవచ్చునని ఆయన చెప్పారు.

అంతటి సద్భావాన్ని, సహృద్భావాన్ని ప్రదర్శించిన బ్రిటన్, ఫ్రాన్సులు పోర్చుగల్ తోగల తమ సామ్రాజ్యవాద సంబంధాలనుంచి విడివడి లైబీరియా ప్రతిపాదనలోని అంతర్యాన్ని అవగతం చేసుకొనవలసిందిగా శ్రీ పామోర్ కోరారు.

మరో అట్లాంటిక్ కూటమి దేశమైన టర్కీనికూడా ఆయన అదేవిధంగా అభ్యర్థించారు.

అమెరికా నూతన ప్రతినిధి తోడ్పాటును అర్థిస్తూ, యీ సభలో ఆయన ఉనికి ఆఫ్రికా ప్రతినిధుల అందరి హృదయాలలోను కొండంత ఆశలను రేపుతున్నదని లైబీరియా ప్రతినిధి తెలిపారు.

సంయుక్త అరబ్ రిపబ్లిక్ ప్రతినిధి శ్రీ ఓమార్ కోట్బీ లైబీరియా ప్రతిపాదనను సమర్థిస్తూ అంగోలానుంచి పరిణామ వార్తలు రాకుండా ప్రభుత్వం నిబంధనలు అమలుజరిపినందువల్ల అక్కడినుంచి సరిఅయిన సమాచారాన్ని సేకరించటం కష్టంగా ఉన్నదన్నారు.

కాంగో పద్ధతిలోనే అంగోలా సంఘటనలుగూడా జరుగుతున్నాయనిసింహళ ప్రతినిధి శ్రీ టి. బి. సుబసింఘే అన్నారు.

లైబీరియా అభ్యర్థనపై సమగ్రమైన చర్చ జరగాలని కోరుతూ 28 ఆసియా ఆఫ్రికాల ప్రతినిధులు శ్రీ స్టీవెన్‌సన్‌కు ఒక లేఖ పంపించారు.

ఈ లేఖపై సంతకాలుచేసిన వారిలో భారతదేశంగూడా ఉంది.

### ఎలిజబెత్ రాణి భారత సందర్శన

#### విమర్శ అసత్యమని అట్లీ

లండన్, మార్చి 9: ఎలిజబెత్ రాణి భారత సందర్శన అనుకున్నంతి జయప్రదం కాలేదన్న వార్తలు అర్థరహితమని మాజీ ప్రధాని శ్రీ అట్లీ నేడక్కడ అన్నారు. బ్రిటన్ పట్ల భారతదేశానికి ఎంతో స్నేహభావం కలదని, రాణి సందర్శన పట్ల భారతీయులు ఎంతో ఉత్సాహం ప్రదర్శించారని తెలిపారు.

విమానాశ్రయం వద్ద మాట్లాడుతూ ఢిల్లీలో రెండవసారి రాణిని చూడాలని అనేకమంది కుతూహలపడ్డారని, చాలామంది 50 మైళ్ళ దూరంనుంచి కూడా కాలినడకన వచ్చారని చెప్పారు.

భారత పాకిస్తాన్ సమష్టి రక్షణ సప్పందం అవకాశాలు గురించి అడగగా, శ్రీ అట్లీ సమాధానమిస్తూ లడఖ్‌లో వలె దురాక్రమణ జరుగగలదని ఉభయులు భావించినప్పుడు ఇది అవసరమేనని కొందరి ఉద్దేశం కావచ్చున్నారు. తిబ్బడివిధానం అన్నది నున్నుందు ఎప్పుడూ ఎవరూ మనపై దాడి చేయరని గట్టి ధైర్యం కలవారికే మంచిదన్నారు.

## ఆంధ్రప్రదేశ్ జనాభా 3 కోట్ల 60 లక్షలు

### సాలీనా నూటికి ఒకటిన్నర వంతులు అక్షరాస్యత 4.21% పెరుగుదల

న్యూఢిల్లీ, మార్చి 11: ఇటీవల చేరిఅయిన లెక్కల ప్రకారం ఆంధ్రప్రదేశ్ జనాభా 35,972,999 తేలింది. 1951 పనాభామీద సాలీనా 1.5% పెరుగుదల కనిపిస్తున్నది. వీరిలో పురుషులు: 18,169,349; స్త్రీలు 17,802,650 మంది.

మార్చి 1 వ తేదీతో అంతమైన జనాభా గణన ఫలితాలను మొట్టమొదట పంపిన కీర్తికూడా ఆంధ్రప్రదేశ్ కే లభించింది.

అధికార పత్రముద్వారా విడుదల చేసిన తాత్కాలిక అంకెలనుబట్టి మొగవాళ్లు 18,169,349 మంది, స్త్రీలు 17,802,650 మంది వున్నారు. అంటే పురుషులకు 98 మంది స్త్రీలు వుంటారు. శ్రీకాకుళములో ఈ భామాష ఎక్కువగా వున్నది. ప్రతి 100 మంది పురుషులకు 104 గురు స్త్రీలు వున్నారు. అతితక్కువగా హైదరాబాద్‌లో 100 మంది పురుషులకు 93 గురు స్త్రీలు తేలారు.

జనాభా సాంద్రత చదరపు మైలుకు 389 మంది వున్నారు. అత్యధికముగా హైదరాబాద్‌లో 1054, అత్యల్పముగా ఆదిలాబాద్‌లో 162 మంది వున్నారు. ఆంధ్రప్రదేశ్ 20 జిల్లాల క్రింద 105,052 చదరపు మైళ్ళువున్నది.

మొత్తమీద అక్షరాస్యత 16% మంది 20.81% కు పెరిగింది. వాల్లు ఎర్లిలోపు పిల్లలనుకూడా లెఖ్ఖలోకి తీసుకొని అక్షరాస్యతను గుణించారు. వాస్తవముగా ఇంకా ఎక్కువగానే వుంటుంది.

ప్రతివెయ్యికి 28 మంది అక్షరాస్యులు వున్నారు. ఇంకా విమర్శించాలంటే పురుషులలో వెయ్యికి 297, స్త్రీలలో వెయ్యికి 111 మంది అక్షరాస్యులు వున్నారు. అక్షరాస్యత అత్యధికముగా వెయ్యికి 341 హైదరాబాద్ జిల్లాలో వున్నది. ఆదిలాబాద్ జిల్లా అతిస్వల్పముగా వున్నది.

**కేరళరాజ్య జనాభా**

త్రివేండ్రం, మార్చి 10: కేరళ జనాభా 1957 మీద 24.55% పెరిగింది.

జనాభా గణన అధికారులు ప్రకటించిన తాత్కాలిక అంకెలను బట్టి కేరళ జనాభా 168,75,199 (పురుషులు 83,45,897 స్త్రీలు 85,29,302) మంది వుంది. అంటే 49.46% మొగవాళ్లు వున్నారు. 50.54% ఆడవాళ్లు 1951 లో ఈ దామాషా 49.32%; 50.68% వుండి. జనాభాలో అక్షరాస్యత 1951 నుండి 1961 కి 40.7% నుండి 46.32% కు పెరిగింది. మొగవాళ్లలో 54.18% ఆడవాళ్లలో 38.44% అక్షరాస్యులున్నారు. జనాభా అత్యధికముగా 24.19 లక్షలు కోటికోడే జిల్లాలోను తక్కువగా 16.34 లక్షలు త్రివాండ్రం జిల్లాలో వున్నారు. అక్షరాస్యతలో అగ్రస్థానము అలెప్పీకి లభించింది. ఇక్కడ 18.09 లక్షల జనములో 10.17 లక్షలు అక్షరాస్యులు. క్విలన్, కొట్టాయం, ఎర్నాకులం జిల్లాలో మొగవాళ్లు, మిగిలిన అగు జిల్లాలో ఆడవాళ్లు అధికముగా వున్నారు.

## బదరీనాథ్ పై చైనా కన్ను

న్యూఢిల్లీ, మార్చి 10: బదరీనాథ్ పుణ్యక్షేత్రము మొట్టమొదట బౌద్ధమఠము. బదరీనాథ్‌ను చైనా తనదనే అవకాశమున్నది.

ఒక రాజకీయ పార్టీకి చెందిన కొంతమంది ఈ అభిప్రాయాన్ని కరణ్ ప్రయాగ్‌లో వెల్లడించినట్లు పత్రికా వార్తలవల్ల ప్రభుత్వానికి తెలిసింది. అని హోం మంత్రి శ్రీ లాల్ బహద్దూర్ శాస్త్రి నేడు లోక్‌సభలో వ్రాతమూలకంగా చెప్పారు.

### నిరుపయోగమైన పశుమల నిర్మూలన

#### తృతీయ ప్రణాళికలో కార్యక్రమం

న్యూఢిల్లీ, మార్చి 9: నిరుపయోగమైన పశువుల పెంపకమును నిరోధించి వాని పెరుగుదలను అరికట్టే నిమిత్తము తృతీయ ప్రణాళికా కాలంలో విస్తృతముగా నిత్తుకొట్టే కార్యక్రమము అమలు జరుగుతుందని వ్యవసాయ ఉపమంత్రి శ్రీ వి. యం. వి. కృష్ణప్ప నేడు లోక్‌సభలో శ్రీ ప్రకాష్‌వీర్ శాస్త్రికి లిఖితంగా సమాధానం ఇచ్చారు.

## సమితిపట్ల కాంగో నాయకుల బాధితులు

### కసవుబూకు హామర్షెల్డు కొత్త లేఖ

ఐక్యరాజ్యసమితి, మార్చి 10: కాంగోలో సమితి కర్తవ్యం సందర్భంలో నిరుడుచేసుకొన్న ఒప్పందాన్ని అనుసరించి కాంగో నాయకులు పరస్పర బాధ్యతలను జ్ఞాపకంచేస్తూ ప్రధాన కార్యదర్శి హామర్ షెల్డ్ ఆదేశపు అధ్యక్షుడు జోసెఫ్ కసవుబూకు మళ్ళీ ఒక లేఖ వ్రాశారు.

కసవుబూ ఇప్పుడు మలగాసియాలోని తానా పరిసరాలో వున్నందున అక్కడికే ఈ లేఖ వెళ్లినట్లు సమితి ప్రతినిధి ఒకరు చెప్పారు.

కాంగో విషయంలో తమకు సలహా నిచ్చే 19 రాజ్యాంగ సంఘాన్ని సమావేశపరిచి వారికి పదిని వినిపించి, ఆమోదంపొందిన తర్వాతనే హామర్‌షెల్డు ఈ లేఖను పంపారట సమితికీ కాంగో అధికారులకూ జరిగిన ఒప్పందాన్ని అనుసరించి, భద్రతామండలి అంతర్జాతీయశాంతి సంరక్షణార్థ స్థాపనే సేవికి తీర్మానాలనుబట్టి కాంగోలోని సమితి సేవకు ఎక్కడికి పడితే అక్కడికి వెళ్ళి స్వేచ్ఛవుండేటట్లు చూడటం కాంగో నాయకుల బాధ్యత అనీ, వారంతటనాగు ఎటి చర్యలూ తీసుకోరాదనీ ఈ లేఖ మరొకమారు స్పష్టం చేస్తుందని తెలిపింది.

మధ్య మధ్య తమ సరిహద్దు, తమ రాష్ట్రం అనే ధోరణిలో వ్యవహరించే వారికి ఈ సంగతిని జ్ఞాపకం చేయవలసిన అవసరం అయినందువల్లనే ఈ లేఖ వ్రాశారని అభిజ్ఞులు అన్నారు.

సమితి సేవలు, కాంగో సేవలతో పారాటాలు అనంతరం కాళీ చేయవలసి వచ్చిన మాటాడీ లేవు పట్నంలోకి తిరిగి వెళ్లేటట్లు చేసేందుకు సంప్రతింపులద్వారా జరుగుతున్న ప్రయత్నాలనుగురించి వచ్చిన ఒక నివేదికను కూడా సలహాసంఘం సమావేశంలో వినిపించారట.

## బడేయ్ పై చర్చ

### కాంగ్రెస్ సభ్యుల సూచనలు

న్యూఢిల్లీ, మార్చి 10: కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ శ్రీ మొరార్జీ దేశాయ్ అధ్యక్షతన నేడు సమావేశమై బడ్జెట్ నుగూర్చి చర్చించింది.

ముఖ్యంగా ఎగుమతి చేయబడే వున్ని తినాచీలను పుపయోగించే చేనేత వస్త్రాలపై ఎక్సైజు సుంకంను మినహాయించాలని శ్రీ రఘునాథ్ సింగ్ విజ్ఞప్తిచేశారు. (పత్యేకత పన్నుల ద్వారా వసూలు చేయవలసిన రు. 8 కోట్లలో పొల్చిచూస్తే పరోక్షపు పన్నులద్వారా వసూలు చేయవలసిన మొత్తము, రు. 57 కోట్లు చాలా ఎక్కువ. అసమంజసము. అని శ్రీ కె. ఆర్. అనార్ (మైసూర్) అన్నారు.

## ఒరిస్సా గవర్నర్ ఆర్డినెన్సును రద్దు చేస్తూ రాష్ట్రపతి ఉత్తర్వు

న్యూఢిల్లీ, మార్చి 20: ఒరిస్సా గవర్నరు గతనెలలో జారీచేసిన ఆర్డినెన్సును ఉప సంహరిస్తూ రాష్ట్రపతి నేడు ఉత్తర్వుచేశారు. ఆర్డినెన్సును, ఉత్తర్వును, సోమవారంనాడు పార్లమెంటుకు నివేదిస్తారు. అప్పుడు బర్దుకు సంబంధించిన బిల్లును ఆమోదించాల్సి వుంటుంది.

ఒరిస్సా ప్రభుత్వోద్యోగులకు ఫిబ్రవరిజీతాలు ఇంకా ఇవ్వలేదు.

సోమ, మంగళవారాలలో ఈ బిల్లు పార్లమెంటు ఆమోదం, రాష్ట్రపతి ఆమోదం పొందిన వెంటనే జీతాలు అందుతాయి.

## ఆంధ్రప్రదేశ్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్లు (ఇండస్ట్రీస్) ఆంధ్రప్రాంతమునకు రిక్రూటుమెంటు చేయుట

1961 మార్చి 20వ తేదీ వరకు ఆంధ్రప్రదేశ్‌లోని ఆంధ్ర జిల్లాలలో నియమింపబడుటకై ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్లు (ఇండస్ట్రీస్) ఉద్యోగములకు 25 కి దరఖాస్తులు కోరబడుచున్నవి. ఈ దరఖాస్తులు ఆంధ్రప్రాంతములోని కోస్తా, మధ్యప్రాంతముల జిల్లాలవారినుండి యీ క్రింది వివరముల ప్రకారము కోరబడుచున్నవి. పై ఉద్యోగములు ప్రస్తుతమునకు తాత్కాలికమైనవి.

| ప్రాంతముల వివరము | వివిధ తరగతులకు కేటాయింపబడిన ఉద్యోగములు | | | |
|---|---|---|---|---|
| | పోటీ ద్వారా 1 | సా.త. 2 | షె.కు.షె.తె. 3 | మొత్తం 4 |
| కోస్తాప్రాంతము— శ్రీకాకుళం, విశాఖపట్నం తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణ, గుంటూరు జిల్లాల ప్రాంతము | 6 | 6 | 2 | 14 |
| మధ్యప్రాంతము— నెల్లూరు, చిత్తూరు, కడప కర్నూలు, అనంతపురం | 5 | 4 | 2 | 11 |

షరా:- షెడ్యూల్డు కులములు, షెడ్యూల్డు తెగలవారు లేక వెనుకబడిన తరగతులవర్గములలో అర్హతలుగల తగిన అభ్యర్థులు తగినంతమంది లభింపకున్న యెడల, తక్కువబడిన ఖాళీలకు "పోటీ పరీక్ష"కు హాజరయ్యే యితర వర్గముల వారినుండి యున్నకోబడి భర్తీ చేయబడును.

"పోటీ పరీక్ష" ద్వారా భర్తీ చేయబడు ఉద్యోగములకు నిమ్నజాతుల, నిమ్న తెగలవారున్నూ, వెనుకబడిన తరగతుల అభ్యర్థులు కూడా అర్హులు గాన, రొస్టర్ప్రాధాన్యముగా యెన్నకోబడే యీ జిల్లాలవారు కూడా పోటీచేసి నెగ్గవచ్చును. యిందువలన వారికి కేటాయింపబడిన ఖాళీల సంఖ్య యేమాత్రము తగ్గింపబడదు.

అర్హతలు: ఈ క్రింది అర్హతల్లో యేదేని గలవారు దరఖాస్తు చేయుటకు అర్హత గలవారగుదురు.

(ఎ) భౌతికశాస్త్రము లేక కెమిస్ట్రీలో డిగ్రీ లేక

(బి) మెకానికల్ ఇంజనీరింగులో డిగ్రీ లేక డిప్లొమా లేక

(సి) టేనింగ్, లేక లెదర్ టెక్నాలజీలో డిప్లొమా (మెట్రిక్యులేషన్ తరువాత, మూడు యేండ్లకు తక్కువ గాని కాల వ్యవధిగల కోర్సు చదివియుండవలెను.

(డి) లెదరు సామగ్రి తయారులో డిప్లొమా (చదివిన కోర్సు కాలవ్యవధి 3 యేండ్లకు తక్కువ వుండరాదు.)

(ఇ) సిరామిక్స్ డిప్లొమా (మెట్రిక్యులేషన్ తరువాత చదివిన కోర్సు 3 యేండ్ల వ్యవధికి తక్కువ వుండరాదు.)

(బి) నుండి (ఇ) వరకు తెలిపిన అర్హతలుగల అభ్యర్థులకు ప్రత్యేకత చూపబడును.

వయసు: 1-7-61 తేదీనాటికి 20 యేండ్లు వయస్సు కలిగియుండవలెను. కానీ 25 యేండ్లు మించియుండరాదు.

షెడ్యూల్డు కులములు, షెడ్యూల్డు తెగలు లేక వెనుకబడిన జాతులకు చెంది, డిగ్రీ పొందియున్నవారికి వయోపరిమితి లేదు. మరియు ఆంధ్ర స్టేట్ అండ్ సబార్డినేటు సర్వీసు నిబంధనలలోని పార్టు I - షెడ్యూలు I లో వివరించిన ప్రకారము ఏజెన్సీ ప్రాంతములలోని అనాది తెగలవారికి కూడా పై నియమము పాటింపబడును. పై తెలిపిన వర్గములకు చెంది, యితర విధములైన అర్హతలుగల అభ్యర్థులకు, నిర్ణయించిన గరిష్ఠ వయోపరిమితి 5 (అయిదు) యేండ్లు వరకు హెచ్చింపబడును.

షరతులు & నిబంధనలు:

1. ప్రభుత్వము నిర్ణయించే పరీక్షా కేంద్రములకు అభ్యర్థులు తమ స్వంత ఖర్చులతో ఇంటర్వ్యూకు హాజరు కావలెను.

2. ఎన్నుకోబడిన అభ్యర్థులు మొట్టమొదట 4 నెలలకాలము ప్రాంతీయ లఘుపరిశ్రమల సేవా సంస్థలు చెందిన యేదైన ఒక లఘుపరిశ్రమల కేంద్రములలో శిక్షణపొంది, అటుపైన భారతప్రభుత్వముచే యెంచుకోబడు ఖాదీ గ్రామోద్యోగ మహా విద్యాలయములో దేనియందైన 8 నెలల కాలము ఖాదీ మరియు గ్రామ పరిశ్రమలందుకూడా శిక్షణ పొందవలెను.

3. ఎన్నుకోబడిన అభ్యర్థులు బ్లాకులందు కనీసము 8 నెలలు ఫీల్డు ట్రేయినింగు పొందుటకు పంపబడుదురు. ఫుల్లు ట్రేయినింగు పొందిన తరువాత ఒక యేడాది కాలము ఇంటిగ్రేటెడ్ కోర్సులో శిక్షణ పొందుటకు పంపబడుదురు. ఒక్కొక్క అభ్యర్థికి బ్లాకులందు ఫీల్డు శిక్షణ పొందునప్పుడు నెలకు రు 100 లు మాత్రం ఆలవెన్సులు లేకుండా యివ్వబడును. ఇదే మొత్తము అటుపైన ఒక యేడాది కాలము ఇంటిగ్రేటెడ్ కోర్సులో శిక్షణ పొందునప్పుడుకూడా యివ్వబడును. శిక్షణ విజయవంతముగా పూర్తి అయిన తరువాత వారు ప్రొబేషన్‌లో ఎక్స్‌టెన్షన్ (ఇండస్ట్రీస్) ఆఫీసర్లుగా రు. 120-5-150-7½-210-10-250 నెల జీతంమీద, బ్లాకులలో ఖాళీ వచ్చేకొద్దీ నియమింపబడుదురు.

4. ఎన్నుకొనబడిన అభ్యర్థులు తమశిక్షణ పూర్తికాగానే కనీసం 8 యేండ్ల కాలము పనిచేయగలమని ప్రభుత్వమునకు బాండు వ్రాసి యివ్వవలెను. వారు బాండులోని యితర షరతులకుకూడా అంగీకరింపవలెను.

5. దరఖాస్తులు అభ్యర్థి యొక్క స్వంత దస్తూరిలోనే యీ క్రింద తెలిపిన వివరములతో, యీ క్రింద వివరించియున్న నిర్ణయించిన ఫారం రూపములో, డూప్లికేటులో పంపవలెను.

ఇండస్ట్రీస్ ఎక్సటెన్షన్ ఆఫీసు ఉద్యోగములకు దరఖాస్తులు

1. పూర్తి పేరు
2. తండ్రి పేరు లేక పోషకుని పేరు
3. ప్రస్తుత అడ్రసు
4. శాశ్వతమైన అడ్రసు
5. వయస్సు, పుట్టిన తేదీ, స్థలము
6. అభ్యర్థి చెందిన కులము (షెడ్యూల్డు కులము, షెడ్యూల్డు తెగ లేక వెనుకబడిన తరగతి.)
7. అభ్యర్థి చదువుకొనిన పాఠశాలలు, కాలేజీలు, వగైరా వివరముల తెలుపు విద్యార్హతలు.

| పాఠశాల లేక కాలేజీ పేరు, పూర్తి అడ్రసు | ప్రవేశించిన తేది | తేది | చదవిన పరీక్షలు | ఉత్తీర్ణులైన డివిజన్ | పొందిన మార్కులు |
|---|---|---|---|---|---|
| ... | ... | ... | ... | ... | ... |

8. గత రయేండ్లలో అభ్యర్థి ఒక యేడాదికంటే అదనముగానున్న అడ్రసు.

| తేదీ నుండి | తేదీ వరకు | నివాసపు పూర్తి అడ్రసు |
|---|---|---|
| ... | ... | ... |

9. లోగడ ఉద్యోగములుచేసి యుండినచో, ఆ వివరములు.

| చేసిన ఉద్యోగము లేక పని వివరము | ఉద్యోగ కాలము తేదీనుండి-తేదీవరకు | పనిచేసిన ఆఫీసు, ఫర్మ, లేక సంస్థయొక్క పూర్తి అడ్రసు |
|---|---|---|
| ... | ... | ... |

10. ఖాదీ, గ్రామ, లఘుపరిశ్రమలయందు లోగడ అనుభవము గలిగియున్నచో ఆ వివరములు

11. చెలామణి సొంబరు....., తేది.....

ఫీజు క్రింద రు.10 ప్రభుత్వఖజానాలలో జమియందైనను, లేక స్టేటుబ్యాంకు నందైనను "XXXII ఇండస్ట్రీస్ అండ్ సప్లయిస్-(ఎ)-ఇండస్ట్రీస్" ఖాతాకు జమకట్టి చలానాపొందవలెను. ఈవిధముగా సొమ్ము కట్టినట్లు దాఖలాలు తెలుపుటకు పదరుచెలాను దరఖాస్తునకు జతపర్చవలెను. వెనుకబడిన తరగతులవారు, షెడ్యూలు కులములు షెడ్యూల్డు తెగలకు చెందినవారు ఫీజుకట్టనక్కరలేదు. ఈ ప్రత్యేక తరగతులకు చెందినట్లు తెలుపుకొను అభ్యర్థులు, స్వతంత్ర అధికారముగల డిప్యూటీ తహశీల్‌దారు లేక తహశీల్‌దారు హోదాకు తక్కువగాని రెవిన్యూ ఆఫీసరు గారివద్ద అభ్యర్థి వెనుకబడినతరగతులకు లేక షెడ్యూల్డుకులములకు, లేక షెడ్యూలు జాతులకు చెందినట్లు ఒక సర్టిఫికేటుపొందవలెను. (సర్టిఫికేటు ఇచ్చేఅధికారిపూర్తి హోదా, ఆఫీసుఅడ్రసు తెలుపవలెను. ఆఫీసు సీలుకూడావుండవలెను.) దరఖాస్తును "అప్లికేషన్టు శెక్రటరీటు గవర్నమెంటు, ప్లానింగ్ అండ్ లోకల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్టుమెంటు, ఆంధ్రప్రదేశ్, హైదరాబాద్-22," వారికి పంపవలెను.

అభ్యర్థి కవగుపైన "ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్ (ఇండస్ట్రీస్)కు దరఖాస్తు" అని వ్రాసి పంపుకొనవలెను. ఈ దరఖాస్తులను, రిజిస్టరు పోస్టులో 'తగురసీదు' వచ్చేట్లుగా, 1961 మార్చి 20 తేదీలోగా చేరేట్లు పంపవలెను. దరఖాస్తు వంట, అభ్యర్థుల వయస్సు విద్యార్హతలకు వగైరాలకు అటెస్ట్ చేయబడిన అర్హతా పత్రముల కాపీలే పంపవలెను. పైన తెలిపిన వివరములు అసంపూర్తిగాగల దరఖాస్తులు వెంటనే నిరాకరింపబడును.

బి. సి. ఆర్. విఠల్,
ప్రభుత్వ ఉప కార్యదర్శి

## UNION PUBLIC SERVICE COMMISSION

ADVERTISEMENT NO. 10.

APPLICATIONS are invited for undermentioned posts from Indian citizens and persons of Indian origin migrated from Pakistan with intention of permanently settling in India or subjects of Nepal, Sikkim or Portuguese or former French possessions in India. **Age limits relaxable for Government servants except where otherwise specified.** Upper age limits relaxable by 5 years for Scheduled Castes and Scheduled Tribes candidates and upto 45 years for displaced persons from Pakistan. No relaxation for others, save in exceptional circumstances, and will in no case be relaxed beyond three years. **Qualifications relaxable at Commission's discretion in case of candidates otherwise well qualified.** Particulars and application forms from Secretary, Union Public Service Commission, Post Box No. 186, New Delhi. Request for forms must specify name of post and should be accompanied by self addressed unstamped envelope for each post at least of size 9" x 4" indicating thereon name of posts for which forms are required. Closing date for receipt of application with treasury receipt or crossed Indian Postal Order for Rs. 7.50 nP (Rs. 1.87 nP for Scheduled Castes and Scheduled Tribes) 10th April, 1961 (24th April, 1961 for applicants from abroad). Commission may remit genuinely indigent and bonafide displaced persons fee. Separate application with separate fee required for each post. Candidates abroad may apply on plain paper if forms not available and deposit fee with local Indian Embassy. If required candidates must appear for personal interview.

1. **Four Lady Doctors under the Coal Mines Labour Welfare Fund Organisation, Dhanbad, Ministry of Health.** Posts temporary but likely to be retained on permanent basis. One post reserved for Scheduled Castes/Tribes candidate; if no such suitable candidate available, all posts treated unreserved. **Pay:**—Rs. 260-15-440-20-500 **plus** non-practising allowance of 25 per cent of pay. (Scale of pay and non-practising allowance are subject to revision in the light of Pay Commission's recommendations). Private practice of any kind will not be allowed. Higher initial pay to specially qualified and experienced candidates. **AGE:**—Below 30 years. **QUALIFICATIONS:**— **Essential:**— (i) A Medical qualification included in the First or Second Schedule or Part II of Third Schedule (other than licentiate medical qualifications) to the Indian Medical Council Act, 1956. (Persons possessing qualifications included in Part II of Third Schedule should also fulfil the conditions relating to registration specified in Section 13(3) of the Act). (ii) About two years' experience as House Surgeon or in private practice or in public health.

2. **Controller in the Import and Export Trade Control Organisation, Ministry of Commerce and Industry.** Post temporary but likely to continue indefinitely. Other things being equal, preference to scheduled tribes candidates. **Pay:** Rs. 650-30-770-EB-40-850 (subject to revision on Pay Commission's recommendations). Higher initial pay to specially qualified and experienced candidate. **AGE:** Below 45 years. **QUALIFICATIONS:** **Essential:** (i) Degree of a recognised University, or equivalent. (ii) About 7 years' experience in a responsible supervisory capacity in Government service or business concern.

3. **One Assistant Stores Officer, Indian Bureau of Mines, Ministry of Steel, Mines and Fuel.** Post temporary and likely to continue. Reserved for Scheduled Castes candidate; if no such suitable candidate available, will be treated unreserved. **Pay:** Rs. 350-25-500-30-590 - EB - 30 - 800 (Revised Scale). Higher initial pay to specially qualified and experienced candidate. **AGE:** Below 35 years. **QUALIFICATIONS:** **Essential:** (i) Degree of a recognised University. (ii) Training in indenting, purchase and maintenance of technical stores and in the upkeep of stores accounts. (iii) About three years' experience of store work in a responsible capacity in a Government Department or in public body or in private concern of repute.

4. **Professor of Cinematography, Film Institute of India, Poona, Ministry of Information and Broadcasting.** Post temporary but likely to continue indefinitely. **Appointment may be made on 5 years' contract basis. Pay:** Rs. 700-40-1100-50/2-1250. **Higher initial pay to specially qualified and experienced candidate. AGE:** Between 30 and 45 years. **QUALIFICATIONS: Essential:** (i) Degree of a recognised University. OR Degree/Diploma in Cinematography of a recognised University/Institution. (ii) About 5 years' experience in cinematography and film direction in reputed organisation, with good theoretical and practical knowledge of photography and cinematography.

5. **Technical Officer, Directorate of Plant Protection, Quarantine and Storage, Ministry of Food and Agriculture.** Post permanent but appointment to be on temporary basis in lien vacancy. Reserved for Scheduled Castes/Tribes candidate if such suitable candidate available otherwise treated unreserved. **Pay:** Rs. 350-25-600-30-590 - EB - 30-600-EB-30-830-35-900. Higher initial pay to specially qualified and experienced candidate. **AGE:** Between 25 and 35 years. **QUALIFICATIONS: Essential:** (i) B.Sc. degree with Zoology or Agricultural Zoology as one of the subjects, or B.Sc. degree in Agriculture of a recognised University. (ii) About 3 years' experience of research on insects and the methods of their control. (iii) A general knowledge of insect pests of cultivated plants and some practical training in or experience of methods of their control.

6. **General Editor (Gazetteers), Ministry of Scientific Research and Cultural Affairs.** Post temporary, but likely to last for about three years. **Pay:** Rs. 1800 - 100 - 2000. Higher initial pay to specially qualified and experienced candidate. **AGE:** Preferably below 55 years. **QUALIFICATIONS: Essential:** (i) At least 2nd Class Master's or equivalent Honours degree in History, Politics, Economics or cognate subject of a recognised University. (ii) Comprehensive knowledge of Indian History.

7. **General Editor, Central Hindi Directorate, Ministry of Education.** Post temporary but likely to continue indefinitely. **Pay:** Rs. 1100-50-1400. Higher initial pay to specially qualified and experienced candidate. **AGE:** Preferably below 50 years. **QUALIFICATIONS: Essential:** (i) Master's degree in Hindi with thorough knowledge of Sanskrit. OR Master's degree in Sanskrit with thorough knowledge of Hindi. OR Master's degree in Linguistics with thorough knowledge of Hindi and Sanskrit. (ii) Experience of research in Hindi/Sanskrit as evidenced by published work or thesis for Research Degree. (iii) Good grounding in the Science of Language with special study of Indo-European or Indo-Aryan Linguistics. (iv) Thorough knowledge of the principles and techniques of modern lexicography and familiarity with important lexicographical work being done in India and abroad.

8. **Two Senior Chemical Assistants in the Government Test House, Ministry of Works, Housing and Supply.** Posts temporary but likely to become permanent. Reserved for Scheduled Tribes/Castes candidates if such suitable candidates available, otherwise posts treated unreserved. **Pay:** Rs. 325-15-475-EB-20-575. Higher initial pay to specially qualified and experienced candidates. **AGE:** Below 30 years. **QUALIFICATIONS: Essential:** (i) M.Sc. in Pure or Applied Chemistry (or) degree in Chemical Engineering or Technology of recognised University. (ii) Specialised training in testing of paints, enamels, varnishes and allied materials for one post; and lubricants, fuels, road dressing and allied materials for the other. (iii) About three years' experience in relevant technical testing laboratories or works of repute.

9. **Professor of Direction, Film Institute of India, Poona, Ministry of Information and Broadcasting.** Post temporary but likely to continue indefinitely. Appointment may be made on 5 years' contract basis. **Pay:** Rs. 700-40-1100-50/2-1250. Higher initial pay to specially qualified and experienced candidate. **AGE:** Between 30 and 45 years. **QUALIFICATIONS:** Essential: (i) Degree of recognised University. (ii) About 5 years' experience of directing motion picture films in reputed organisation, with good technical knowledge of film making. (iii) Knowledge of Indian art and culture.

10. **One Professor of Sound Engineering in the Film Institute of India, Ministry of Information and Broadcasting.** Post temporary but likely to continue indefinitely. The post may be filled on a 5 years' contract basis. Reserved for Scheduled Caste candidate if such suitable candidate available failing which treated as reserved for Scheduled Tribe candidate if such suitable candidate available, otherwise treated unreserved. **Pay:** Rs. 700-40-1100-50/2-1250. Higher initial pay to specially qualified and experienced candidate. **AGE:** Between 30 and 45 years. **QUALIFICATIONS: Essential:** (i) Degree in Tele-communication Engineering or Sound Engineering. (or) M.Sc. (Physics) with wireless of a recognised University or equivalent. (ii) About five years' experience in sound recording for motion pictures, broadcasting or television.

11. **One Deputy Housing Adviser, Ministry of Works, Housing and Supply.** Post temporary but likely to continue indefinitely. Reserved for Scheduled Tribes/Castes candidate if such suitable candidate available otherwise treated unreserved. **Pay:** Rs. 1100-50-1400. Higher initial pay to specially qualified and experienced candidate. **AGE:** Below 45 years. **QUALIFICATIONS:** Essential: (i) Degree in Civil Engineering from recognised University or equivalent. (ii) About seven years' experience of building construction and allied matters in a responsible capacity equivalent to the grade of Executive Engineer. (iii) Experience of planning and execution of housing projects and programmes.

DA—620(48)/60.

## ఆంధ్రప్రదేశ్ హెచ్. ఆర్. & సి. ఇ. (పరిపాలన) శాఖ

కమీషనరువారి కార్యాలయము, హైదరాబాద్.

నోటీసు దరఖాస్తు నెం M. A. 1/61 Jdl/Misc 1-2-61.

మద్రాసు హెచ్. ఆర్. & సి. ఇ. చట్టము ఆక్టు 19 ఆఫ్ 1951 లోని 29(1) సెక్షన్‌యొక్క నిబంధనల ప్రకారము నోటీసు.

శ్రీకాకుళంజిల్లా, తాలూకా, శ్రీకాకుళం టౌనులో చిన్న బజారులోగల శ్రీ వెంకటేశ్వరస్వామి దేవస్థానమునకు శ్రీకాకుళం జిల్లా, పుగుపాత్రపురం ప్రధాన స్థానముగాగల యీ క్రింది షెడ్యూలులో పెద్దపాళెం గ్రామంలోని సర్వేనెంబరు 1002, 1003లోని యు. 8-58 సెంట్లు పల్లంభూమిని విక్రయించుటకు అనుమతిగోరుచూ దరఖాస్తు చేసియున్నారుగాన, సదరు విషయములో ఆసక్తి గలవారు తమకు యిందు విషయమైగల ఆక్షేపణలను, సలహాలను వ్రాతమూలకముగా 26-3-61 తేదీనగాని లేక అంతకు ముందుగాగాని పై కార్యాలయమునకు చేరునట్లు పంపగోరడమైనది.

షెడ్యూలు:

(ఎ) పైభూమి విషయములో చేయదలచిన వ్యవహారము: బహిరంగ వేలములో భూమి విక్రయము.

(బి) పై వ్యవహారమునకు చెందిన భూమి సరియైన వివరములు:— అనగా సర్వే నెంబరు, విస్తీర్ణము వగైరాలు.

| ఆస్తులువున్న జిల్లా, తాలూకా గ్రామం పేరు. | సర్వేనెం. | విస్తీర్ణం | హద్దులు |
|---|---|---|---|
| పెద్దపాళెం (ముఖ్య కార్యాలయము పురపాలక త్రిపురం) | 1002 | ఎ॥ఆ॥ 6-24 | తూ॥ వానపల్లి కూర్మయ్య యిల్లు. |
| శ్రీకాకుళం తాలూకా, | 1003 | 2-24 | పశ్చి॥ -డిట్టో- |
| | మొత్తము | 8-58 | దక్షి॥ -డిట్టో- పొలములు |
| | | | ఉ॥ రహదారి. |

(సి) పై వ్యవహారమునకు చెందిన భూములపైగల తనఖాలు తాకట్టులు వగైరా వివరములు:— లేవు.

(డి) పైవ్యవహారం విక్రయమే అయినచో రాగల ఆదాయం: రు. 12,000.

కమీషనరు.

## శీర్షాసనం

## సెమీ ఫైనల్లో ఉత్తరప్రదేశ్ 2-0 తో బొంబాయి ఓటమి

### జాతీయ హాకీ ఛాంపియన్‌షిప్ పోటీలు

హైదరాబాద్, మార్చి 9: సాయంత్రం మీగంపేట పోలీసు మైదానంవద్ద జరిగిన జాతీయహాకీ ఛాంపియన్‌షిప్ మూడవక్వార్టర్ ఫైనల్సులో ఉత్తరప్రదేశ్ 2-0 గోల్సులతో బొంబాయిని ఓడించింది. విరామసమయానికి ఉత్తర ప్రదేశ్ ఒక గోలు చేసింది.

రేపు జరుగనున్న సెమీఫైనల్సులో ఉత్తర ప్రదేశ్, సైనికలలాలజట్ల మధ్య పోటీ జరుగుతుంది.

మధ్య భారత్‌పై ఒకేఒక గోలుతో విజయం సాధించి గెలిగిన బొంబాయి జట్టు వీనుమిగిలిన ఉత్తరప్రదేశ్ ఆటగాళ్ళనుబాగ మరికొంత జాగ్రత్తగా ఆడవలసింది. కాని వారికాపెక్ ఇన్‌సైడ్ గైట్ పుల్వంత్ అరోరా ఒక్కరు మాత్రమే గట్టిగా పోరాడారు.

ఉత్తర ప్రదేశ్ యింకా ఎక్కువ గోలులు చేయకపోవటం నిజంగా బొంబాయి అదృష్టమనే చెప్పాలి.

తప్పక వాడండి
పసిబాలబాలికలకు
నూర్జహాన్
సెంట్స్, పౌడరాయిల్స్, బ్రిలియంటైన్ & టాల్కంపౌడర్
మా దగ్గర అన్ని రకాలు దొరుకును.

### గోడ గడియారములు

నాణ్యమైన 8 దినముల గోడ గడియారములు ధర రు 80 నుండి రు 200 వరకు గలవు. వివరములకు: గనీ & సన్సు, మద్రాసు & బెంగుళూరు.

### ప్లాజా (మద్రాస్)

**12-3-61 ఆదివారం ఉ॥ 10-గం॥**

**దొంగల్లో దొర** (తెలుగు)

ఏ॥ నాగేశ్వరరావు, జమున, రేలంగి, గుమ్మడి, సూర్యకాంతం, లేటెస్ట్ ఆర్. నాగేశ్వరరావు తిదితరులు.

### రామ్‌చంద్ సెంచరీ

బౌలింగ్‌లో దురాన్ని పజ్జ;

రంజీ ట్రాఫీ ఫైనల్

ఉదయపూర్, మార్చి 9: నిన్న ఇక్కడి ప్రారంభమైన రంజీట్రాఫీ ఫైనల్లో రాంచంద్ శెర సెంచరీతో 118 పరుగులు చేసి, అయిదవ వికెట్‌లో బాపూనాడ్ కర్నిల్‌తో కలిసి 187 నాధించటం మూలంగా, బొంబాయి, రాజస్థాన్ కంటె 206 పరుగులు ముందుకుపోగలిగింది. ఈపోటీ అయిదురోజులు జరుగుతుంది.

ఆట ఆఖరున మూడు వికెట్లకు 189 సాధించిన రాజస్థాన్ జట్టు ఇన్నింగ్స్ ఓటమి తప్పించుకోవాలంటే యింకా 68 పరుగులు చేయవలసి ఉంటుంది.

ఎడమచేతి ఆటగాడు దురాని అద్భుతమైన బౌలింగ్ వల్లనే బొంబాయి, యీ ఉదయం యింకా పెద్దమొత్తాన్ని సాధించలేక పోయింది.

స్కోర్లు: రాజస్థాన్ మొదటి ఇన్నింగ్స్: 140 (సుందేకర్ 40, దేశాయ్ 46 కు ఎడువికెట్లు తీసుకున్నారు).

బొంబాయి మొదటి ఇన్నింగ్స్: యమ్. యల్. జాఫ్రే 30, పటౌకర్ 7 హార్దీకర్ 28, నద్‌కర్ణి 96, ఉమ్రిగార్ 16, రామ్‌చంద్ 118, అమోలీవాలా 16, పర్ దేశాయ్ 11, దేశాయ్ 19, గులామ్‌గార్డ్ (నాటవుట్) 0, బి. పి. గుప్తే 0, ఎక్స్‌ట్రాలు 10. మొత్తం 346.

రాజస్థాన్-రెండవ ఇన్నింగ్స్: మహారాణా 9, సూర్యవీర్ సింగ్ 87, కిషన్ రూంజా 26. మంత్రేశరి (నాటవుట్) 49, హనుమంత్ సింగ్ (నాటవుట్) 10, ఎక్స్‌ట్రాలు 9. మొత్తం (మూడు వికెట్లకు) 189.

వికెట్లు పడ్డమైన దశలు: 1-64, 2-64, 3-97.

బౌలింగ్ వివరాలు: దేశాయ్ 10-2 36-1; గార్డ్ 3-0-9-0; ఉమ్రిగార్ 18-4-34-2; బి. పి. గుప్తే 3-0-24-0; నద్‌కర్ణి 15-2-27-0.

### టెండరు నోటీసు

1960-61 సంవత్సరమునకు అనంతపురముజిల్లా పరిషత్ కు కొలవలసిన లేకు సామానులకు సీల్డు టెండర్లు 25-3-1961 తేది 4 గంటలకు పంపుకోవలెను. టెండరు ప్రకటన వగైరాలు దరఖాస్తుతో పనారు 2-00 పంపినయెడల పంపబడును.

పి. చెన్నకేశవులునాయుడు. శెక్రటరీ జిల్లాపరిషత్, అనంతపూరు.

### నోటీసు

1961 ఏప్రిల్ 2వ వారములో జరుగనున్న, వైఖానస, ఆగమప్రవేశి, వర, ప్రవర, పరీక్షలకు, దరఖాస్తులు, తీసుకొనుటకు 15-3-61 వ తారీఖు వరకు, కాలపరిమితి, పొడగించడమైనది. 16-3-61 నుండి 20-3-61 వరకు ప్రతి దరఖాస్తుకు 2/-రూపాయలు అదనపు ఫీజుతో, దరఖాస్తులు తీసుకొనబడును.

ప్రిన్సిపాల్, శ్రీ వెంకటేశ్వర ఓరియంటల్ కాలేజి, తిరుపతి.

### దక్షిణ రైల్వే

టెండరు నోటీసు నెం: 34

వివరణ

తేదీ 8-3-61 ఆంధ్రపత్రిక 2వ పేజీలో ప్రకటింపబడిన పై టెండరు నోటీసులోని 1వ అయిటెము రద్దు అయినట్లు భావింపగోరడమైనది.

డివిజనల్ సూపరింటెండెంటు దక్షిణరైల్వే, విజయవాడ.

### వేలం ప్రకటన

సుమారు (25,000) ఘనపుటడుగుల రాండు లేకు కలప మరియు (10,000) ఘనపుటడుగుల లేకు సైజుకట్ట సుమారు (800) ఘనపుటడుగుల లాట్లలో గవర్నమెంటు టింబరు డిపో జన్నారంలో తేది 27 మరియు 28 మార్చి 1961 పా॥ 1 గంటనుండి వేలము చేయబడును.

ఇతర నిబంధనలు డివిజనల్ ఫారెస్టు ఆఫీసు, మంచిర్యాల, ఆదిలాబాదుజిల్లా నుండి తెలుసుకొనవచ్చును.

డివిజనల్ ఫారెస్టు ఆఫీసరు, మంచిర్యాల.

## బొగ్గుగనుల్లో ప్రమాదాలు

### లోక్‌సభలో ఆందోళన

న్యూఢిల్లీ, మార్చి 8: ఝరియా బొగ్గుగనుల్లో సంభవించిన రెండు ప్రమాదాలు గూర్చి లోక్ సభలో ఖనిజ సంపదలు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంలో 9 మంది మరణించారు.

గత కొంది రోజుల్లో సిమ్లాభల్, బద్రూచక్‌లలో కప్పులు విరిగిపడి 9 మంది చనిపోయారు.

## ఆంధ్రప్రదేశ్ హెచ్. ఆర్. & సి. ఇ. (పరిపాలన) శాఖ

కమీషనరు వారి కార్యాలయము, హైదరాబాద్.

నోటీసు దరఖాస్తు నెం: ఎం. ఏ. 8/61 Jdl Misc/1-2-61.

1951, మద్రాసు హిందూ దేవాదాయ, ధర్మాదాయసంస్థల చట్టము (ఆక్టు 19 ఆఫ్ 1951) లోని 29 (1) నిబంధనలనుసరించి నోటీసు:

కృష్ణాజిల్లా, దివితాలూకా, ఘంటసాల గ్రామములోని విశ్వేశ్వరస్వామి వారి దేవస్థానము ట్రస్టీ, సదరు దేవస్థానమునకు చెంది యీ క్రింది షెడ్యూలులో విపులముగా వివరింపబడిన ఘంటసాల గ్రామములోని పట్టా నెం. 608 లో యు॥ 4-18 సెంట్లలో ఉపయోగించుకొనబడక వుంటూన్న యు॥ 1-25 ట్లు భూమిని బహిరంగ వేలములో విక్రయించుటకు ఉత్తర్వులు కోరుచూ దరఖాస్తుపంపియున్నారుగాన, యీ విషయంలో ఆసక్తిగలవారు తమకుగలఅభ్యంతరములను, వ్రాతమూలకముగా 28-3-61 తేదీనగాని లేక అంతకుముందుగా గాని కమిషనరువారి కార్యాలయమునకు చేరునట్లు పంపగోరడమైనది.

షెడ్యూలు

(ఎ) జరుపదలచిన వ్యవహారస్వభావము: బహిరంగ వేలములో విక్రయము.

(బి) పైవ్యవహారమున సంబంధించి భూమి సరియైన వివరములు-అనగా సర్వే నెంబరు, విస్తీరం - వగైరా.

| భూమివుండేగ్రామం పేరు, తాలూకా పేరు, జిల్లాపేరు. | సర్వే నెంబరు | విస్తీర్ణం | హద్దులు |
|---|---|---|---|
| ఘంటసాల గ్రామము, దివి తాలూకా, కృష్ణాజిల్లా. | పట్టా నెం. 608 | యు 4-18 సెంట్లలో | తూర్పు: ఈభూమిలో కొంతిభాగము |
| | సర్వే నెం. 498/2 | యు 1-25 సెంట్లు | దక్షిణం: ఈభూమిలో కొంతిభాగము పడమర: గ్రామ పొరంబూకు ఉత్తరం: వహదారి |

(సి) ఈ ఆస్థిపైగల తనఖాలు, తాకట్టులు వగైరా వివరములు:— లేవు.

కమిషనర్.

## ఆకాశవాణి

[తెలుగులో-వార్తలు ఉ॥ 7; మ॥ 1-50; సా॥ 7]

ఆంగ్లంలో వార్తలు - ఉ॥ 8 మ॥ 1-30; సా॥ 6; రా॥ 9.

### ఆదివారం, మార్చి 12

#### హైదరాబాద్ (ఎ)

405.4 మీటర్లు

ఉ. 6—30 కార్యక్రమ వివరణ, 6—40 భక్తిరంజని, 7—15 విజయవాడ నుండి రిలే, 7—30 అంబాదాస్ అప్టే: బయోలిన్, 7—45 సంగీత శిక్షణ, 8—15 హిం. వా. 8—30 ఇండియన్ మార్చ్ ట్యూన్స్, 8—35 బడేగులామ్ అలీఖాన్: ఖయాల్, 8—45 పిల్లలకు పాటలు, 9—00 బచ్చాంకేలియే.

మ. 12—30 చిత్రజగత్తు, 1—00 రంగవల్లి: లోకసభ విశేషాలు (ప్రసంగం), 1—45 విరామ సంగీతం, 2—00 ప్రాదేశిక్ సుగమ్ సంగీతం, 2—10 ఉ. వా. 2—20 బాలవినోదం, 3—00 తరుణ భారతి: యువజనుల కార్యక్రమము 4—00 వాతావరణ సూచన.

సా. 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 నగరవాణి 2వ భాగం, 7—15 కన్నడశ్రోతలకు, 7—30 ఉత్తమ ఇల్లాలు: నాటిక, 9—15 ఉ. వా. 9—30 ఆంగ్లమున ప్రసంగము, 9—45 ఆంధ్రోని మాట్యూన్: వయోలిన్, 10—00 ఆర్. కె. పాకిక్: ఖయాల్ పూరియా, 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

#### హైదరాబాదు (బి)

49.02 మీటర్లు

ఉ. 6—30 ఎ వరె, 8—45 నేడు నూరి కృష్ణమూర్తి, పి. కుప్పుస్వామి: వయోలిన్.

30.86 మీటర్లు

మ. 12—30 ఎవరె, 2—10 శాస్త్రీయ సంగీతం, 2—20 ఎ వరె 4—00 వాతావరణ సూచన.

60.12 మీటర్లు

సా. 6—00 ఎ వరె, 6—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—30 ఎ వరె, 9—15 ప్రొ॥ వి. కె. ఆర్. వి. రావు 'విశ్వ విద్యాలయ విద్యా సమస్యలు' అను ప్రసంగమునకు తెలుగు అనువాదము. 9—30 ఎ వరె, 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

#### విజయవాడ

357.1 మీటర్లు

ఉ. 6—30 మనమంతా ఒక జట్టు: దేశభక్తి గేయం 6—40 భక్తిరంజని: అన్నమాచార్య సంకీర్తనలు, 7—15 అమరవాణి: సంస్కృత కార్యక్రమం, 7—30 త్యాగరాజకృతి సమ్మోహనం, 7—45 సంగీత శిక్షణ, 8—15 హిం. వా. 8—30 పాలవెల్లి: చిన్న పిల్లల కార్యక్రమము.

మ. 12—30 ఎస్. సుబ్బలక్ష్మి, 1—00 లలితసంగీతం, 1—30 ఆదర్శ శిఖరారోహణం: ధ్వని చి

# గౌహతి సూనెశుద్ధి కేంద్రంలో ఉత్పత్తి

## ఈ ఏడాది అంతానికి 7½ లక్షల పన్నుల: రాజ్యసభకు మార్చి నివేదిక సమర్పణ

న్యూఢిల్లీ, మార్చి 9: ప్రభుత్వ ఆధ్వర్యం క్రింద నున్న మనిలో (గౌహాని) వున్న శుద్ధి కర్మాగారం (రిఫైనరీ) సుమారు 750,000 టన్నుల శక్తి గలది 1961 సంవత్సరాంతానికి సంపూర్ణంగా పనిచేస్తుందని ఈ నేల రాజ్యసభలో చేసిన ప్రకటన తెలియజేస్తున్నది.

ఈ ప్రకటనను సునీతి, బరౌనిలలో ప్రభుత్వ రంగంలోవున్న పరిశుద్ధి కర్మాగారాలను (రిఫైనరీస్) అజమాయిషీచేసే "ది ఇండియన్ రిఫైనరీస్ లిమిటెడ్"వారి వార్షిక నివేదికను, ఈ వేళ రాజ్యసభలో కేంద్ర గనుల, సూనె శాఖల మంత్రి శ్రీ కె. డి. మాలవియా సమర్పించారు.

బరౌనీ పరిశుద్ధి కర్మాగారాన్ని గూర్చిన నివేదికలో ఇలా వుంది: "కర్మాగారంలో కొన్నియూనిట్లు 1962 (డిసెంబరు) నాటికి పనిచేస్తాయి. మరికొన్ని 1963 మార్చినాటికి పనికి తీయగలుగుతాయి. మొత్తం పరిశుద్ధి కర్మాగారం 1963 డిసెంబరు నాటికి ఉత్పత్తి ప్రారంభించగల అవకాశాలు ఎక్కువగా వున్నాయి."

"ది ఇండియన్ రిఫైనరీస్ సంస్థ నున్నతి, బరౌనీలలో సాగుతున్న అభివృద్ధిని సమీక్షిస్తూ, అక్కడి ఇంజనీరింగ్ పనులకు కావలసిన సామగ్రి అంతా గుమేనియా సరఫరా చేసున్నదనీ, ఆ సామగ్రి ఈపాటికి గౌహతీచేరో లేదా కలకత్తా మార్గంలోనో వస్తుంటాయనీ (ఇది నివేదిక రచించినినాటి విషయం), శీఘ్రం పొందేందుకు గుమేనిగూడా పంపిన యువకులు, చాలామంది తిరిగివచ్చి అప్పుడే నిర్మాణాత్మక కార్యక్రమాల్లో నియుక్తులయ్యారని, పేర్కొంది.

బరౌనీ ప్రాజక్టు నివేదిక పూర్తయిన తర్వాత వివిధమైన పనులకు టెండర్లు పిలవటం జరుగుతుందని కూడా ఈ సంస్థ పేర్కొంది.

బొంబాయిలో జర్మన్ కంపెనీ శాఖగా పనిచేస్తున్న హూయిమ్ ఫార్మస్యూటికల్ కంపెనీ డైరెక్టర్ శ్రీ జీవరాజ్ తమ కంపెనీ తయారుచేసిన ఔషధాలను(రు 22,750 ల విలువగలవి)మద్రాసు జనరల్ ఆస్పత్రి డీన్ డా॥ కె. జి. కృష్ణస్వామికి ఈ మధ్య బహూకరించారు. ఈ కంపెనీ పశ్చిమ జర్మనీకి చెందినది. ప్రొఫెసర్ కార్ల్ విన్నేకర్ (జర్మనీలోని ఫార్బ్‌వర్క్ హోయిస్ట్ కంపెనీ ఛైర్మన్) ఈ ఔషధాలను పంపారు.

# కృష్ణాజిల్లాలో పోలియో వ్యాధి ఉధృతం

## క్రమక్రమంగా గ్రామాలకు ప్రాకుతున్నట్లు వార్తలు

విజయవాడ, మార్చి 9 : విజయవాడ పట్టణంలోను, కృష్ణాజిల్లా లోని తదితర గ్రామాలలోను పోలియో వ్యాధి (శిశు పక్షవాతం) అనేకమందికి సోకినట్లు వార్తలు వస్తున్నాయి. గత రెండు మాసాలుగా జగ్గయ్యపేట, తేలప్రోలు, పెనుగంచిప్రోలు మొదలయిన జిల్లాలోని అనేక గ్రామాలలో యీ వ్యాధి ప్రబలినట్లు వైద్యులు ప్రకటిస్తున్నారు.

ఒక ప్రముఖ డాక్టర్ పి. టి. ఐ. విలేఖరితో మాట్లాడుతూ, తన పాతికేళ్ల ప్రాక్టీస్‌లోను విజయవాడలో ఈ వ్యాధి ఇంత ఉధృతంగా ఉండగా తా నెప్పుడూ చూచివుండలేదని తెలియజేశారు.

గత 3 వారాలుగా స్థానిక మందుల దుకాణాలలో ఉన్న వెయ్యి పోలియో వ్యాధి నిరోధక గొట్టాలు పూర్తిగా అమ్మడయి పోయాయి.

తాము వైద్యంచేసిన పోలియో వ్యాధి సోకినవారి సంఖ్యను గుర్తించమని స్థానిక పురపాలక ఆరోగ్యాధికారులు పట్టణంలోని డాక్టర్లను కోరారు.

వ్యాధి సోసినవారి సంఖ్య వంద, రెండు వందల మధ్య ఉంటుందని అనధికార వార్త.

## విజయవాడలో పోలియోవ్యాధి

### దర్యాప్తుకు ఆరోగ్యశాఖ డైరెక్టరు నియామకం

హైదరాబాద్, మార్చి 9 : విజయవాడలో పోలియో (శిశు పక్షవాతము) వ్యాప్తిగురించి దర్యాప్తుచేసే నిమిత్తము ప్రభుత్వము ప్రజారోగ్యశాఖ డైరెక్టరును నియమించి పంపినట్టు నేడు శాసనసభలో ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ పి. వి. జి. రాజు చెప్పారు.

శ్రీ యలమందారెడ్డి ప్రశ్నకు సమాధానము ఇస్తూ పోలియో నివారణ మందులను విజయవాడకు సరఫరా చేస్తున్నట్లు మంత్రి తెలియజేశారు.

## విజయవాడలో స్టేడియం

### ఇంతవరకు 80 వేల వసూలు

### శ్రీ అజిత్‌సింగ్ వెల్లడి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విజయవాడ, మార్చి 9 : ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య, పురపాలక సంఘ ప్రత్యేకోద్యోగి శ్రీ అజిత్ సింగ్‌లు యిటీవల చేసిన విజ్ఞప్తుల ఫలితంగా పట్టణంలో స్టేడియం నిర్మాణానికి యింత వరకు రు. 80 వేల వాచిరాలాలు వచ్చాయి. పట్టణంలోనే గాకుండా యితర ప్రాంతాల నుంచి గూడా చిరాలాలు వస్తున్నట్లు శ్రీ అజి సింగ్ చెప్పారు.

## విజయవాడ జనాభా 2 లక్షల 30 వేలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విజయవాడ, మార్చి 9 : గత అయిదవ తేదీతో పూర్తి అయిన జనాభా లెక్కల ప్రకారం విజయవాడ జనాభా 2 లక్షల 30వేలని తేలింది. పురుషులు, స్త్రీలు సరి సమానంగా ఉన్నారు.

1951 లో పట్టణ జనాభా 161 వేలు ఉండగా గత పదేళ్లలోను 69 వేల 49 శాతం పెరిగింది.

# ఢిల్లీలో త్యాగరాజ ఆరాధన

## లోక్‌సభ సభాపతి అధ్యక్షత

న్యూ ఢిల్లీ, మార్చి 7 : న్యూఢిల్లీ ఆంధ్రులు ఇటీవల త్యాగరాజ ఆరాధోత్సవాలు జరిపారు. తెలుగు సంగీత సమితి ఆధ్వర్యాన జరిగిన ఈ సభలను లోక్‌సభ సభాపతి శ్రీ మావళంకర్ అనంతశయనం అయ్యంగారు ప్రారంభించారు.

కార్యక్రమాలల్లో శ్రీయుతులు యం. యస్. బాలసుబ్రమణ్యశర్మ, వెంకట రామానుజం, రామనాథ్‌రుశ్యశ్వరన్, సౌందరరాజయ్యంగార్, శ్రీమతి వసంతా గోపాలం, కుమారి జాలూరు అరుంధతి పాల్గొన్నారు.

ఈ సందర్భంలో శ్రీ యం. వి. నారాయణరావు సంపాదకత్వాన వెలువడ్డ ఉత్సవ ప్రత్యేక సంచిక ప్రతులను అందరికీ పంచిపెట్టారు. ఇందులో శ్రీయుతులు పి. సాంబమూర్తి, వై. మహాలింగశాస్త్రి, యస్. వి. రామమూర్తి, టి. యస్. పార్థసారథి, విస్సా అప్పారావు, యం. చిత్తరంజన్, శ్రీమతి వంగల వాణిబాయి ప్రభృతుల వ్యాసాలు వున్నాయి.

ఇంత భారీ ఎత్తులో జరిపిన తెలుగు సంగీత సమితి కార్యకర్తలు శ్రీయుతులు వై. కామశాస్త్రి, మాచిరాజు రామచంద్రరావు, కొత్తపల్లి సీతారామమూర్తులను పలువురు అభినందించారు.

# వివాహాలు, అధికలాభాలు, శిశుజననాలపై పన్నులు

## బడ్జెట్ పై రాజ్యసభలో

### శ్రీమతి అమృతకౌర్ ప్రభృతుల సూచనలు

న్యూఢిల్లీ, మార్చి 9 : కేంద్ర బడ్జెట్‌పై రాజ్య సభలో జరిగిన మూడవనాటి చర్చలో తృతీయ ప్రణాళిక నిధుల సేకరణకై అనేక ఇతర ప్రతిపాదనలను సభ్యులు సూచించారు.

అధిక లాభాలపైన సుంకం విధించాలనీ, వివాహంపైన, సంతానోత్పత్తిపీదా పన్నులు వేయాలనీ, అన్ని రకాల మద్యాలపీదా అధిక సుంకాలు విధించాలనీ, కాక మద్యనిషేధమే రద్దు చేయాలనీ, ఆరోగ్య పథకాలమీద సెస్సు విధించాలనీ, పరిపాలనా వ్యయాన్ని తగ్గించాలనీ సభ్యులు సూచించారు.

శ్రీ హెచ్. ఎన్. కుంజ్రూ (ప్రసంగిస్తూ, ఆర్థిక మంత్రి (ప్రత్యక్ష పన్నులను అతిగా పెంచకుండా కేంద్ర ఎక్సైజు సుంకాలను ఏ సంవత్సరాని కాసంవత్సరం పెంచుకుంటూ పోవటానికి వీలు లేదని అన్నారు.

ధనికవర్గానికీ, పేద వర్గాలకు మధ్య గల ఆర్థిక అసమతను తొలగించటానికి అధిక లాభాలపై పన్ను విధించాలనే విషయంలో శ్రీ కందూభాయ్ దేశాయ్‌ని శ్రీ కుంజ్రూ సమర్థించారు.

రెండవ ప్రణాళిక అంచనాలు ముప్పుగాని ఉక్కు, బొగ్గుకు సంబంధించి విఫలమైనాయనీ, ఇందుకు కారణమైన సాంకేతిక నిర్వహణ ప్రతిబంధకాలను తొలగించాలనీ, ఇలాంటి తప్పిదాలు పునరావృతం అయ్యే పరిస్థితిలో పీదవారినుండి వారివద్దఉన్న స్వల్ప మొత్తాలను గ్రహించటంలో న్యాయం లేదనీ శ్రీ కుంజ్రూ అన్నారు.

లోటు బడ్జెట్ విధానం విస్తృతమవుతున్నదని హెచ్చరిస్తూ, శ్రీ కుంజ్రూ తృతీయ ప్రణాళిక విజయవంతంగా కొనసాగాలంటే విదేశీ సహాయం నిరంతరంగా జరగాల్సిన అవసరాన్ని వివరించారు. మ్యూస్ ప్రింటుపై విధించిన సుంకాన్ని తొలగించాలని ఆయన అన్నారు.

శ్రీమతి రాజకుమారి అమృతకౌర్ ప్రసంగిస్తూ, ఆర్థికమంత్రి వచ్చే సంవత్సరం వివాహ రిజిస్ట్రేషన్ సుంకాన్ని విధించగలరనే ఆశాభావాన్ని ప్రకటించారు.

ఈ పద్ధతిన గతంలో జరిగిన వివాహాలూ భవిష్యద్వివాహాలు రిజిస్టర్ కావాలని ఆమె అన్నారు. ఈ పద్ధతివల్ల భారతదేశంలో ఏ ప్రాయంలో వివాహాలు జరుగుతున్నాయో లెక్క తెలుస్తుందనీ, అంతేకాక, భార్యా భర్తలలో ఎవరో ఒకరు ఆదాయాన్ని ఆర్జించేవారు ఉంటారనే వాదీ ఉంటుందనీ ఆమె అన్నారు. ఆరోగ్య పథకాల నిర్వహణకు ఆరోగ్యసెస్సు విధించాలని ఆమె సూచించారు.

దేశంలో నిర్నిరోధంగా పెరిగిపోతున్న జనాభావల్ల ఆర్థిక వ్యవస్థకు కలిగే ప్రమాదాన్ని కొందరు సభ్యులు ఉద్ఘాటించారు.

శ్రీమతి తులోదాదేవి ప్రసంగిస్తూ, ఇద్దరు ముగ్గురు చిడ్డలు కలిగిన తరువాత గర్భ నిరోధ ప్రక్రియను నిర్బంధంగా అమలు జరుపాలని అన్నారు.

శ్రీ శీలభద్రయాజి ప్రసంగిస్తూ, ఇద్దరు పిల్లలు కలిగిన తరువాత కలిగే ప్రతి శిశు జననంపైనా పన్ను విధించాలని సూచించారు. ఇందువల్ల జనాభా పెరుగుదల అరికట్ట బడటమేకాక ప్రభుత్వానికి కొంత ఆదాయం లభించగలదని కూడా ఆయన అన్నారు.

శ్రీ సురేష్ దేశాయ్ (పి. యస్. పి.) మాటాడుతూ, సరియైన విధంగా ఆదాయానికి అంచనా కడితే మిగులు కనిపించగలదన్నారు.

శ్రీ కె. ఎల్. నరసింహం (కమ్యూనిస్టు) గనులనూ, తోటలనూ జాతీయం చేయాలని అన్నారు.

పరిపాలనా వ్యయాన్ని తగ్గించాలనీ, ఉద్యోగులు అధికంగా ఉన్న శాఖలనుండి ఉద్యోగులను తగ్గించాలనీ లఘు పరిశ్రమలనూ, కుటీర పరిశ్రమలను వృద్ధి చేయటం ద్వారా ఎక్కువ మందికి ఉద్యోగాలు కల్పించాలనీ, కొందరు సభ్యులు సూచించారు.

శ్రీ జోసెఫ్ మాథన్ ప్రసంగిస్తూ, పరిశ్రమలు దేశమంతటా ఒకేవిధంగా అభివృద్ధి చెందాలనీ, ఈ విషయంలోగల ప్రాంతీయ అసమానత్వాన్ని తొలగించాలనీ అన్నారు.

ఆర్థిక మంత్రి చర్చకు సోమవారంనాడు సమాధానమివ్వగలరని తెలుస్తున్నది.

# వరంగల్లు మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్‌పక్షం గైర్‌హాజర్

## వ్యక్తిగతంగా కాంగ్రెస్‌వాదులు పోటీచేసే అవకాశం!

### మార్చి 20 లోగా నామినేషన్లు దాఖలు

వరంగల్లు, మార్చి 8 : వరంగల్లు పురపాలక సంఘానికి ఎన్నికలు ఏప్రిల్ 28 వ తేదీన జరుగుతాయి. ఈ నెల 20 నామినేషన్లు దాఖలు చేసే రోజు.

ఈ ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ పాల్గొనరాదని నిర్ణయించింది. అందువల్ల కాంగ్రెసు వారు వ్యక్తిగతంగా పోటీ చేయాల్సివస్తుంది.

ఇంక తదితర పార్టీలు ఎన్నికల సన్నాహాలు చేసుకొంటున్నారు. పి. ఎస్. పి., కమ్యూనిస్టు, జనసంఘం వగైరా పార్టీలు తమకు బలంగల స్థానాలలో అభ్యర్థులకోసం సమావేశాలు జరుపుతున్నారు.

పార్టీగా కాంగ్రెస్ పోటీ చేయకపోయినా ప్రముఖ స్థానాల్లోవున్న వ్యక్తులు వాయకత్వాన గ్రూపులుగా పోటీ చేయగలరని తెలుస్తోంది. ప్రస్తుతం రాజకీయాలకు దూరంగావున్న శ్రీ యం. యస్. రాజలింగం ఏ గ్రూపుతోను సంబంధం లేకుండా 8 వ నియోజకవర్గంనుండి పోటీ చేయగలరని ఆయన అత్యంత సన్నిహితుల వార్త. ఈ పురపాలకసంఘానికి ప్రస్తుతంవున్న 34 స్థానాల్లో 3 రిజర్వుడు స్థానాలు.

## తిరుపతిపురపాలక సంఘ ఆయవ్యయం

### ఏకగ్రీవ మోదం

తిరుపతి, మార్చి 7 : తిరుపతి పురపాలక సంఘం సభ్యులు యిటీవల శ్రీ ప్రకాశం హాల్లో సమావేశమై, కమీషనర్ శ్రీ పి. వి. శర్మ, శ్రీయుతులు వి. రఘునాథరెడ్డి, టి. మోహనరంగంల సవరణలతో పునఃప్రతిపాదించిన 1960—61 బడ్జెటును 1961—62 క్రొత్త బడ్జెటును ఏకగ్రీవంగా ఆమోదించారు.

రు. 25,000 లతో ఒక కొత్త ఆస్పత్రి తెరవాలనీ, రు. 40,000— ఖర్చుతో వార్డుకొక్కటి చొప్పున పట్టణంలో మరుగుదొడ్ల సౌకర్యాలు కల్గించాలనీ, పట్టణంలోని పట్టణ ప్రణాళికా పథకం ప్రాంతాలన్నిటికి రు. 50,000 లతో నీటి సౌకర్యం కల్గించాలనీ, ప్రస్తుతంవున్న హయ్యర్ ఎలిమెంటరీ పాఠశాలలన్నిటినీ ఇంకా రెండు మాధ్యమిక పాఠశాలలు నెలకొల్పాలనీ, రోడ్డు పనులకు గాను రోడ్డు రోలరు యంత్రాన్ని కొనాలన్న సవరణతోవున్న బడ్జెటును పురపాలక సభ్యులు ఆమోదించారు.

సవరించబడ్డ ఈ1960-61 బడ్జెటులో నిల్వ రు. 1,92,070/ ఆదాయం రు. 2,67,355, ఖర్చు రు. 3,08604.

1961—62 కు ప్రతిపాదించిన క్రొత్త బడ్జెటులో నిల్వ రు. 1,50,821. రాబోయే ఆదాయం రు. 3,35,063 —తోను, ఖర్చు రు. 3,52,811 తోను ప్రారంభమవుతోంది. ఆదాయంలో కనిపించే పెంపు 1—4—61 నుంచి పెంచబోయే ఆస్తి పన్నులవల్ల కలుగుతోంది. ఈ విధం పన్నుల వల్ల రు. 1.5 లక్షలు వస్తుంది. 1961—62 కొరకు ప్రతిపాదించిన బడ్జెటులో తక్కువ జీతపు పురపాలక సంఘోద్యోగులకు గృహ నిర్మాణం, తృతీయ ప్రణాళికా కాలంలో అదనంగా విశ్రాంతి గృహాల నిర్మాణాలకోసం రు. 50,000, రోడ్లు సిమెంటు చేసేందుకు రు. 65,000, పురపాలకోన్నత పాఠశాలకు భవనాలు నిర్మించేందుకు రు. 2,14,000, బండ్లు నిలిచే స్థలం వద్ద అంగళ్ళు నిర్మించేందుకు, తదితర అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగేందుకు రు. 1.5 లక్షలు, నాటకశాల నిర్మించేందుకు రు. 1 లక్ష, కేటాయించబడ్డాయి. పురపాలక సంఘం, విద్యుచ్ఛక్తిపై పన్నును అర్థ సంవత్సరానికి 2¼%నుండి1 1/3%తగ్గించేందుకునిశ్చయించింది. పట్టణంలో తగినన్ని దీపాలు ఏర్పాటు చేసిన తర్వాత దీపాల ఖర్చు కుదేలించిన దానిలోగల నిల్వను పురస్కరించుకొని ఈ నిర్ణయం జరిగింది. (స్వ. వి.)

## అనకాపల్లిమున్సిపల్ బడ్జెట్

అనకాపల్లి, మార్చి 6 : అనకాపల్లి పురపాలక సంఘం [illegible] సమావేశం ఇటీవల కౌన్సిల్ హాలులో జరిగింది. ఈ సమావేశానికి చైర్మన్ [illegible]కానందున వైస్ చైర్మన్ శ్రీ కరి పరదేశినాయుడు అధ్యక్షత వహించారు. ఆరోజు గోవింద ఏకాదశి అయినందువల్ల కోరం ఉండదనే ఉద్దేశంతో చైర్మను పక్ష సభ్యు లెవ్వరు హాజరు కాలేదు. అందరు సముద్ర స్నానానికి వెళ్లారట. ప్రతిపక్షసభ్యు లందరూ మాత్రం హాజరయ్యారు. బడ్జట్టుపై చర్చ జరిగిన అనంతరం మరికొన్ని అభివృద్ధి కార్యక్రమాల సవరణలు చేర్చి తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించారు.

1960—61 సం. బడ్జట్టులో రు. 1,20,000 — విలువగల పనులు పూర్తి కాలేదు. అందులో సిమెంటు సంచులు, గొర్రెల మార్కెట్లు, గడియారస్థంభ నిర్మాణము తదితర పథకాలు ఉన్నాయి. 1961—62 సం. బడ్జట్టులో పనులవల్ల ఆదాయం రు. 5,49,540 — గ్రాంట్ల ద్వారా రు. 23,360 — (మొత్తం రు. 8, 23, 160 —( సూతన సంవత్సరంలో కొత్తపన్ను లేవీ లేవు. ఈ ఆదాయాన్ని హరిజనాభ్యున్నతికి రు. 5,000 —, ప్రమాతశాల క్రింద రు. 5,000, పితశీర్వాదాల్లోని పథకాలకు రు. 100,000, గాంధిసగరు పిర్కుకు, దిదితర కార్యక్రమాలకు రు. 378,500 కేటాయించారు. ఇనిగాక ఇంకా ఈ పథకంలో కిరోసిన్ దీపాలకు బదులు విద్యుద్దీపాలు అమర్చటం, పిర్కుల అభివృద్ధి మొదలైన ప్రణాళికలకు కూడా అవకాశం కల్గించబడింది.


ఉచితము

ఈ క్రింది గడియారములు వేటినైనా కొన్నవారికి

గోల్డ్ క్యాప్ కలము

ఉచితముగా యివ్వబడును.

ఒమీగా సీమాస్టర్ గోల్డు టాప్ కాలెండరు ... రు. 720
ఒమీగా సీమాస్టర్ స్టీల్ కాలెండరు ... రు. 575
ఒమీగా సీమాస్టర్ స్టీల్ ఆటోమాటిక్ ... రు. 520
ఒమీగా సీమాస్టర్ స్టీల్ వైడింగ్ ... రు 370



గనీ & సన్సు,

రతన్ బజార్ - మద్రాసు-3.

G.P.






ఎవెలా బ్యాటరీస్ లిమిటెడ్. బొంబాయి, మద్రాసు, ఢిల్లీ, కలకత్తా, కాన్పూర్.
EBG.I.TEL


# గాంధీ జయంతి సంస్కృతిరక్షణ

## త్యాగరాజస్వామి సేవ :

### విజయవాడసభలో ప్రశంసలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విజయవాడ, మార్చి 5 : "దక్షిణ భారత [illegible] వ్యక్తిగతంగా త్యాగరాజును మించిన [illegible] భారతీయ సంస్కృతికి దోహదం [illegible] అయన కీర్తనలతో కర్ణాటక [illegible] మాతనాధ్యాయం ప్రారంభ [illegible] 'నాదోపాసన' ద్వారా ఆయన [illegible] సాధించారు. ఈ విధానాన్ని తమ [illegible] ద్వారా ప్రచారానికి ఉద్బోధించారు. [illegible] కృతులు, భావ, రాగాంతో మేళవించి, ఎలాంటి ఆయాసం లేకుండా పాడేందు తగిఉన్నాయి. మన దేశంలోనే కాక [illegible]లోని ఉత్తమ సంగీతంలోని పేత్త [illegible] త్యాగరాజు ఒకరు. ఇలాటివారు ఉద్భవించడం అరుదు. కాని దక్షిణదేశంలో త్యాగరాజ ఆరాధనోత్సవాలు తగు రీతిని [illegible]పకపోవడం విచారకరం" అని నిన్న [illegible]యంకాలం ఇక్కడ రామమోహన గ్రంథాలయంలో ప్రారంభమైన త్యాగరాజ ఆరాధనోత్సవాలకు అధ్యక్షత వహిస్తూ దక్షిణ [illegible]త్య విజయవాడ డివిజనల్ సూపరింటెండెంటు శ్రీ టి. ఎస్. పార్థసారథి అన్నారు.

శాసనమండలి ఉపాధ్యక్షుడు శ్రీ జి. ఎస్. [illegible] ఉత్సవాలను ప్రారంభిస్తూ సంగీతం త్యాగరాజుకు వినోదం, కళ కాక ముక్తి [illegible]మని, ఆయన నూరు రాగాలపరకు క్రొత్తవాటిని రూపొందించారని అన్నారు.

కార్యదర్శి డాక్టర్. కె. శ్రీమన్నారాయణమూర్తి అభినందనలు తెలిపారు. ఈ ఉత్సవాలు నాలుగు రోజులు జరుగుతాయి. శ్రీమతి టి. టి. సీత పాటకచ్చేరీ జరిపారు.

# ఆర్థిక సాంఘిక మండలి సభ్యత్వం

## భారత్, బెల్జియంల పోటీలో

### తిరిగి ప్రతిష్ఠంబన

సమితి కార్యాలయం(న్యూయార్క్), మార్చి 9 : సమితి ఆర్థిక సాంఘిక వ్యవహారాల మండలిలో ఏర్పడ్డ ఖాళీ స్థానాన్ని భారత్, బెల్జియమ్‌లలో ఏ దేశానికి యివ్వవలసినదీ నిర్ణయించలేని స్థితిలో ఐక్యరాజ్యసమితి సమావేశం తిప్పి పంపి వాయిదాపడ్డది.

గత డిశంబర్ లో జరిగిన 13 ఎన్నికలు యిలేవిధంగా ప్రతిష్ఠంభనలో ముగిసిపోవటంవల్ల యీ సమస్య యిట్లా అనిశ్చితంగానే ఉండిపోయింది.

నిన్న రెండవనాడు జరిగిన ఎన్నికల్లో గూడా ఎవరికీ 2/3 వంతు వోట్లు అవసరం రాలేదు. ఎన్నిక కొనటానికి 60 వోట్లు అవసరమై ఉండగా భారతదేశానికి 49, బెల్జియంకు 45 వచ్చాయి.

ఈ ప్రతిష్ఠంబనను పరిష్కరించే [illegible]కం ఏదీ కనిపించనందువల్ల సమావేశం వాయిదాపడాలని అధ్యక్షుడు శ్రీ [illegible] బోలాండ్ (ఐర్లాండ్) సూచించగా దాన్ని అందుకు అంగీకరించింది.

# ఏ మ్యూనిస్ట్ చైనాతో అమెరికా సంబంధాలు

## ఉద్రిక్తత తగ్గగలదని అధ్యక్షుడు కెనెడీ ఆశాభావం

వాషింగ్టన్, మార్చి 9 : కమ్యూనిస్టు చైనాతో గల ఉద్రిక్తత కొంతవరకు తగ్గగలదనే అమెరికా ఆశిస్తున్నదనీ, అయితే ఆ పని సాధించటం కోసం చైనాకు లొంగిపోటానికి అమెరికా ఎన్నటికీ సిద్ధపడదనీ అధ్యక్షుడు కెన్నెడీ పత్రికా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నిన్న యిక్కడ తెలియజేశారు.

మొన్న వార్సాలో జరిగిన రాయబారుల చర్చల్లో పత్రికా రచయితల ఫరటాను గురించి అమెరికా చేసిన ప్రతిపాదనను కమ్యూనిస్టు చైనా నిరాకరించింది. విదేశాంశాల్లో దీన్ని ప్రకటించింది. దీన్ని అధ్యక్షుడి అభిప్రాయాలు గురించి విలేకరులు ప్రశ్నించగా శ్రీ కెన్నెడీ పై విధంగా వ్యాఖ్యానించారు.

ఈవిధమైన సహకార వర్తనవల్ల సంబంధాలు అభివృద్ధిచెందే అవకాశం ఉన్నదని అయితే చైనీయులు యిందుకు సుముఖంగా లేనందువల్ల ఆ ఆశ కొంతవరకు సడలిపోయిందనీ అధ్యక్షుడు చెప్పారు.

అమెరికా పట్ల వారి వైఖరి బాగా తీవ్రంగా ఉన్నదనీ అమెరికాను విమర్శించటంలో వారు ఉధృతంగా దాడి చేస్తున్నారనీ అన్నారు.

స్వాతంత్ర్యరక్షణకు అమెరికా కంకణం కట్టుకొనిఉన్నదన్న అంశాన్ని చైనీయులు గుర్తించటాన్ని బట్టి పరిస్థితి కొంత మెరుగైనట్లు తోస్తున్నదని అధ్యక్షుడు చెప్పారు.

"చైనీయులు మనపట్ల పనో కటువుగా దూషించారు. అంతటి ఉద్రిక్తతను సడలించటం కోసం వారికి పాదాక్రాంతం కావటానికి మాత్రం నేను సిద్ధంగా లేను" అని శ్రీ కెన్నెడీ స్పష్టంచేశారు.


పనుచిగుళ్ల ఆరోగ్యమును
పండ్ల దృఢత్వమును
దుర్గంధరహిత ఊపిరిని

వీటిని కలిగించును

ఫోర్‌హాన్స్ టూత్‌పేస్టును వాడి మీ పండ్లు మెరిసే తెల్లగాను

ఆరోగ్యవంతమైన దృఢంగాను వున్నందుకు గర్వించండి.

ఇటీవల జరిగిన ఫోర్‌హాన్స్ మెరిపే రిదునవ్వు, పోటీకాలంలో, భారత దేశమందలి అన్ని ప్రాంతాలనుండి ఫోర్‌హాన్స్ టూత్ పేస్టుయొక్క అమోఘమైన విలువను ప్రకంపించుచున్నట్లు అనేక యోగ్యతా నిరూపక లేఖలు వచ్చినవి. ఆశ్చర్యపోవలసి లేదు... ఎందుచేతనగా ఫోర్‌హాన్స్ ఒక్కటే పనుచిగుళ్లకోసం డాక్టర్. ఆర్. జి. ఫోర్‌హాన్ గారి ప్రత్యేక పరిశోధన వలన గరిగియున్న టూత్‌పేస్టు. ఫోర్‌హాన్స్ టూత్‌పేస్టు పనుచిగుళ్ల ఆరోగ్యమును, పండ్ల దృఢత్వమును, దుర్గంధరహిత ఊపిరిని పనుకూర్చును. ఫోర్‌హాన్స్ టూత్‌పేస్టు వాడి మీ పండ్లు మెరిసే తెల్లగాను, ఆరోగ్యవంతమైన దృఢంగాను వున్నందుకు గర్వించండి.




ఫోర్‌హాన్స్ — ధంత వైద్యనిపుణ్యోపయోగించిన టూత్ పేస్టు

Geoffrey Manners & Co. Private Ltd.

T.L.B. L. 22

## గంటల పంచాంగం

శార్వరినామ సం॥ ఫాల్గుణ బ॥ నవమి
1961 సం॥ మార్చి 11 శనివారం
శు॥ నవమి సా. 5-31; మూల ప. 2-5; వర్జ్యం ప. 12-34 ల 2-5 కు; వర్జ్యం రా. 11-1 ల 12-31 కు
బ॥ దశమి మార్చి 12 ఆదివారం
ఆ॥ దశమి ప. 8-4; పూర్వాషాఢ ప. 12-25 వర్జ్యం సా.7-47 ల 9-18కు.

ఆంధ్రపత్రిక

ఒరులేయని యొనరించిన
తరవరి యప్రియము తన మనంబున కగుటా
కొరులకు నది సేయకుటికి
నరయంబము ధర్మపథము నెల్లన్.
(మహాభారతము)

శార్వరినామ సం॥ ఫాల్గుణ బ॥ నవమి
శనివారం

## విద్యాశాఖ

శాసనసభలో విద్యాశాఖ పద్దుపై జరిగిన చర్చకు సమాధానంచెబుతూ రాష్ట్ర విద్యామంత్రి రెండుమూడు ముఖ్యాంశాలనుగూర్చి తమ విస్పష్టాభిప్రాయాలను ప్రకటించారు.

ఈ అంశాలలో అతిప్రధానమైంది కళాశాల, విశ్వవిద్యాలయ స్థాయిలో బోధనాభాషగా ఇంగ్లీషును, తొలగించడమా తొలగించకపోవడమా? అన్న విషయానికి చెందినది. శాసనసభలో సభ్యులేమి, రాష్ట్రంలో ఇంకా ఇతరులేమి, కళాశాలలలోను, విశ్వవిద్యాలయాలలోను గూడా ఇంగ్లీషును తొలగించి, దానిస్థానే తెలుగునే ప్రవేశపెట్టాలని వాదించేవారు ఉన్నారు. తెలుగు భాషమీద వీరికిగల ప్రేమను, గౌరవాన్ని శంకించవలసిన అవసరం లేదు గాని, ఇంగ్లీషువిషయమై వీరికి కల్గుతున్న అకారణమైన జుగుప్సకు కారణం ఏమో తెలియకుండా వుంది. ఈ మన ఒక్క రాష్ట్రంలోనే కాదు, దేశం అంతటికీ ఇంగ్లీషు అవసరం తీరిందన్న భావమే సరియైంది కాదు. ముఖ్యంగా శాస్త్ర విద్యలను ప్రచలితం చేయవలసిన ఆవశ్యకత అధికంగావున్న ఈ సమయంలో, ఇంగ్లీషును కాదనడం, తెలుగుతోనే ఆవిద్యలను సేర్వగల మనుకొనడం సమంజసం కాదు. అందువల్ల రాష్ట్రంలో కొందరికి తెల్గుభాషమీద అధికప్రేమ, ఇంగ్లీషు అంటే పడకపోవడం సరియైన పద్ధతికాదు. ఈవిషయంలో వారి వీరిబత్తిదులకులొంగక కళాశాల స్థాయిలో ఇంగ్లీషుభాషే చలామణిలో ఉంటుందని విద్యామంత్రి మరొకమారు స్పష్టపరచడం హర్షించదగిన విషయమే. దేశభాషమీద అభిమానం తగునుగాని దురభిమానం మాత్రం పనికిరాదు. ఏ భాష ఎందుకు యోగ్యమో, దానిని అందుకు ఉపయోగించుకొనడంలోనే నేర్పు, తీర్పు రెండూ ఉన్నాయి. ఇక్కడ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం క్షుద్రాసుమొదలైన రాష్ట్రాల ప్రభుత్వాలకు వలె రాజకీయమైన ఒత్తిడులకు లొంగక ధైర్యంగా నిలబడటం సంతోషించదగివుంది.

అట్లాగే పాఠ్య పుస్తకాల మీద అమ్మకపుపన్ను రద్దు చేయాలన్న సంకల్పం కల్గడం, రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల అధ్యాపకులకు ఒకేరకం కరువు భత్యాన్ని ఇవ్వడాన్ని గురించి ఆలోచనకు దిగడం గూడా మంచిదే. అయితే ఈ విక్రయపన్ను రద్దు అన్న ప్రభుత్వం ప్రచురిస్తున్న పాఠ్యపుస్తకాలకే వర్తిస్తుందో లేక అన్నిటికీ వర్తిస్తుందో మంత్రివివరించలేదు.

రాష్ట్రంలో ఊరికే పాఠశాలలు పెట్టి, చాలీచాలని జీతాలతో అధ్యాపకుల కోసం వెదుకడం ప్రారంభం చేసే కంటే, కొంతకాలం పాటు, ప్రాథమిక విద్యను, ఎయిడెడ్ పాఠశాలల ద్వారానే జరగనిస్తే బాగుండేది. అట్లాకాక ప్రభుత్వం ఈ పాఠశాలలను ప్రభుత్వాయత్తం చేసుకున్నందువల్ల ఆ అధ్యాపకులకు పూర్వం వున్న ఆసక్తి తగ్గి, ఇతరమైన సుఖసౌఖ్యాలతో మనస్సును పాడుచేసుకొనడం సంభవిస్తున్నది. పైగా ఇందువల్ల ప్రభుత్వానికి భారం గూడా అధికమైంది. నిర్బంధ ప్రాథమికవిద్య అమలు జరుగుతున్న దేశాలు చాల వున్నవి గాని, అక్కడ ఇన్ని పాఠశాలలు ప్రభుత్వాయత్తం అయి నడవడం లేదు. అట్టి పరిస్థితిలో మనరాష్ట్రంలో ప్రభుత్వం ఇట్లా ఎందుకు తొందరపడిందో అర్థం కాకుండా వున్నది.

పాఠ్యపుస్తకాల ప్రకటనవిషయంలో గూడా ప్రభుత్వం ఇటువంటిదోషానికే పాల్పడింది. అందువల్ల విద్యార్థులకు సరిగ్గా పుస్తకాలులభ్యం కావడం లేదు. సరిగదా, వాటిధరలు గూడా సరసంగావుండటం లేదు. దీనికితోడు పుస్తకాలు తక్కువగా అచ్చువేస్తున్న కారణం చేతనోఏమో ఈవ్యాపారంలో బ్లాక్ మార్కెట్ పద్ధతులుగూడా ప్రవేశించాయి. ఇప్పుడు విద్యామంత్రిపుస్తకాలు సరిగ్గా అందుబాటు అయ్యేట్లు చేస్తామంటున్నారు గాని, మంత్రులు, ప్రభుత్వము ఇస్తూ వచ్చిన హామీల చరిత్రను ఎరిగినవారికి ఇందులో ఎటువంటి నమ్మకం కలగడానికిగాని ఆస్కారం కన్పించదు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత శాసనసభలో మంత్రులు ఇచ్చిన హామీలను పట్టీ వ్రాయించి,అందులో ఎన్ని హామీలను వీరు పాలించారో లేక పాలింపబడేట్లు చూచారో ఆ రాతియిస్తే, ఆ హామీలు చెల్లకపోవడంవల్లనే చాలా వరకు చరితార్థాలయినట్లు తేలుతుంది. కాబట్టి ఈ వ్యవహారం క్రియలో కన్పించేవరకు ఏదో జరుగుతుంది. అనుకునేందుకు వీలులేదు; అంతేగాక, ఈ పాఠ్యపుస్తకాలను పంచాయితీ సమితిద్వారా, జిల్లా పరిషత్తుల ద్వారా సప్లయి చేయిస్తామనడంలో అర్థంలేదు. ఇటువంటి సంస్థలను వ్యాపార సంస్థలు మార్చడం సరియైనపద్ధతి కాదు. అదీగాక ఇట్లా చేసి సంతమాత్రం చేత, ఆ పుస్తకాలు సరిగ్గా అందుబాటు అవుతాయని ఎక్కడవుంది? ఈ దోషాలన్నీ, పరిస్థితులు పక్వంకాకముందు, పాఠ్యపుస్తకాల ప్రచురణను ప్రభుత్వాయత్తం చేసుకున్నందువల్ల ఏర్పడుతున్నాయి. ఇందులో పాఠ్యపుస్తకాలలో ప్రభుత్వం గుత్త వ్యాపారి కావడం విజ్ఞాన ప్రచారానికి భంగకారిగా గూడా పరిణమిస్తున్నది.

ఇట్లా మన విద్యావ్యవస్థలో బహులోపాలు కన్పిస్తున్నాయి. అధ్యాపకులకు సరిగ్గా జీతాలు అందకపోవడం, పాఠశాలలకు తగుభవనాలు లేకపోవడం మొదలైన పనులన్నీ జరుగుతూ వుండటానికి కారణం ఏమిటో ముందు తెల్సుకుంటేనే గాని, విద్యావ్యాప్తి కోసం ఎంత డబ్బు ఖర్చుపెట్టినా వృథా అవుతుంది.

# జీవిత భీమా సంస్థ అభివృద్ధి

## 1960 లో రూ. 495 కోట్లు కొత్త వ్యాపారం

బొంబాయి, మార్చి 8 : భారత జీవిత భీమా సంస్థ చైర్మన్ శ్రీ పి. వి. గోపాలకృష్ణన్ నేడిక్కడ మాట్లాడుతూ 1960లో సంస్థ రెండవ దఫా రూ. 495.99 కోట్ల కొత్త వ్యాపారం చేసింది.

శ్రీ గోపాలకృష్ణన్ పత్రికా విలేఖరులతో సంభాషిస్తూ 1959 లో కన్నా ఈ సంస్థ 15.4 శాతం లేక రూ. 429.17 కోట్లు అధిక వ్యాపారం చేసిందని చెప్పారు.

ప్రస్తుతమున్న పాలసీల నుంచి అవృతమయ్యే మొత్తం వ్యాపారం 1960 లో రు. 2,400 కోట్లు ఉంటుందని, అదే వ్యాపారం 1955 లో రూ 1200 కోట్లు ఉండని చెప్పారు.

వ్యయ నిష్పత్తి తగ్గిపోతున్నదనీ, సంస్థ సమర్థవంతంగా పనిచేస్తున్నదని శ్రీ గోపాలకృష్ణన్ వెల్లడించారు.

## లోక్‌సభలో కప్పుమాంసం ప్రసక్తి

న్యూఢిల్లీ, మార్చి 9 : కప్పల మాంసము అపార విలువ గురించి, దానిని ప్రచారం చేయుట గురించి ప్రభుత్వమువారు ఆలోచించారా అని యినాళ లోక్‌సభలో శ్రీ పి. వి. నయార్ అడిగారు.

భారతీయులకు కప్ప మాంసము లిచే అలవాటు లేనందున ఆ విషయాన్ని ఆలోచించలేదని, కప్పమాంసము తినడానికి భారతీయులు సుముఖంగా కూడా లేరని వ్యవసాయ ఉపమంత్రి శ్రీ కృష్ణన్ బిత్తిరిగా సమాధానము యిచ్చారు. కోడి మాంసమునకు ఉన్న విలువ దాదాపు కప్ప మాంసమునకు కూడా ఉన్నదన్నారు.

# అణ్వాస్త్ర చర్చలు :

# అమెరికా ఆత్మశుద్ధిగా వ్యవహరిస్తుందనిరస్క్

## కమ్యూనిస్ట్ చైనాకు సమితి సభ్యత్వ ప్రసక్తి

వాషింగ్‌టన్, మార్చి 10 : అణ్వాస్త్రపరీక్షల నిషేధంపై ఈమాసం, బ్రిటన్, సోవియటు యూనియన్‌లతో ప్రారంభం అవుతున్న చర్చలను అమెరికా ఏదో ఆపామాషీ గాకుండా దృఢసంకల్పంతో పోతున్నదనీ అమెరికా విదేశాంగమంత్రి శ్రీ డీన్ రస్క్ యిక్కడ వెల్లడించారు.

అంతర్జాతీయంగా ఆమోదయోగ్యమైన ఒక ఒడంబడిక యీసమావేశంలో సాధ్యం కాగలదనే అమెరికా ఆశిస్తున్నదని, పత్రికా విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ శ్రీ రస్క్ వ్యక్తంచేశారు. మళ్లీ యీ ఒప్పందం అమెరికా భద్రతా వ్యవహారాలకు అనుగుణంగానే ఉంటుందన్నారు.

ఈ చర్చల్లో అమెరికా, సుస్పష్టంగాను, నిర్ద్వంద్వంగాను మాత్రమే కాకుండా అత్యంత విశ్వాసంతో వ్యవహరిస్తుందన్నారు.

ఈ దేశంలో పైపేటు పద్ధాలవారు కొనసాగిస్తున్న వ్యాపారసంబంధమైన ఆంక్షలు. అమెరికా ప్రభుత్వం నిర్వహిస్తున్న విదేశాంగ వ్యవహారాలను ఎంతో క్లిష్టం చేస్తున్నాయని ఆయన తెలియజేశారు.

### సమితిలో కమ్యూనిస్ట్ చైనాకు స్థానం; తీవ్రసమస్య

ఐక్యరాజ్య సమితిలో కమ్యూనిస్ట్ చైనాకు స్థానం కల్పించి జాతీయ చైనాను తొలగించటం, నిజంగా ఎంతో తీవ్రమైన సమస్యను తెచ్చిపెడుతుందని యింకో ప్రశ్నకు సమాధానంగా అమెరికా విదేశాంగ మంత్రి చెప్పారు.

ఈ అంశంపై యిప్పటినుంచి వచ్చే సెప్టెంబర్ వరకు వివిధప్రభుత్వాలతోను అమెరికా నిర్విరామంగా సంప్రదింపులు జరుపవలసి ఉంటుందన్నారు.

### బెర్లిన్ - స్వేచ్ఛానగరం

బెర్లిన్‌ను స్వేచ్ఛానగరంగా చేయటానికి కెన్నెడీ నూతన ప్రభుత్వం కంకణంకట్టుకొని ఉన్నదని ఆయన స్పష్టం చేశారు.

## అమెరికావిమానాల్లో కాంగోకు భారత సైన్యాల రవాణా

న్యూఢిల్లీ, మార్చి 10: అమెరికా వైమానికబలానికి చెందిన బ్రహ్మాండమైన సి-124 తరహా జెట్ రవాణా విమానాలు, కాంగోకు కేటాయించిన భారతీయ సైనికులను చేరవేస్తాయి.

భారత సైనికుల రవాణా మార్చి 12 న ప్రారంభమై కనీసం రెండువారాల పాటైనా కొనసాగుతుంది.

అవసరాన్నిబట్టి యుద్ధం చేయటానికి నిర్దేశించబడిన యీ మూడువేల సైన్యాన్నే గాకుండా మరో 1300 మంది సైనికులనుగూడా అమెరికా విమానాలు చేరవేస్తాయి. ఈ దళం కాంగోలోని భారతపటాలానికి ఊతంగా ఉంటుంది.

ఈ సైన్యాలతో తిరిగివస్తున్న తుపాకులను తదితర యుద్ధ సామాగ్రిని గూడా కాంగోకు పంపుతారు.

## "భారతీయుల్లో 'విశ్వాసం' అంతరించిపోయింది"

### ఆస్ట్రేలియాకవి భావన

న్యూఢిల్లీ, మార్చి 8 : భారత వనితలు సౌందర్యవతులే కాని వారిలో 'విశ్వాసం' నశించిపోయిందని, ఆస్ట్రేలియా కవి శ్రీ జేమ్సు మెకార్టే, ఈ వారం 'సిడ్నీ మార్నింగ్ హెరాల్డ్' లో వ్రాసిన ప్రత్యేక వ్యాసంలో ఉదహరించారు.

'భారత వనితలకు అందమైన అవయవాలు, పత్రివర్తన ఉన్నాయి. కాని వారి హృదయంలో నేడు ఆశా విశ్వాసాలకు చోటు లేకుండా పోయింది. గమ్యమేదో తెలియటం లేదు. వాటి విలువలు పద్మపుష్పాలలో ముడివడ్డాయి. నీరిపట్ల మక్కువ నీరసించిపోతున్నది. వారి మంచికోసం ఏదన్న తీసుకున్నా నిస్పృహతో వెనుతిరిగి రావల్సిందే తప్ప గత్యంతరం లేదు. అంత భయంకరమైన శక్తిహీనత వారిలో పేరుకొనిపోయింది.''

'భారతదేశాన్ని ఈ సమయంలో ఆదుకోవాల్సినది ప్రజల మానసిక స్థైర్యమ్మనీ, మనోనిశ్చయం. వాటిని అందిచ్చే నాయకుడే లేడు. ఇదివరలో గాంధీజీ, భారతదేశానికి పెక్కు పశ్చిమదేశ సిద్ధాంతాలను దిగుమతి చేశాడు. హిందూమత పాంప్రదాయాలతో వాటికి ఏమాత్రం పోలిక లేక పోయినప్పటికీ, ఆ కాలంలో అవి విలువ సంపాదించుకున్నాయి. భారతీయులకు తాత్కాలికంగానైనా విశ్వాసం కలిగించాయి.'

''నేడు గాంధీజీ నామం భారతీయులకు పవిత్రనామం. కాశ్మీర్ సమస్యలో కాని, స్వదేశంలో పోలీసు, మిలిటరీ దళాల ద్వారా శాంతిభద్రతలు సంరక్షించుకోవటంలోకాని భారత రక్షణవిధానానికి, గాంధీజీ నేర్పిన శాంతి సహన పద్ధతులకు సంబంధమే లేదు. విభజనకాలంలో విప్లవవిడిగా జరిగిన హింసాకాండలలో భారతీయులు తీవ్రంగా దెబ్బతిని, తమ విశ్వాసాన్ని పూర్తిగా కోల్పోయారు.''

''అయినప్పటికీ, ఇకముందట ఎటువంటి తాకిడికి, పరాజయానికి తల ఒగ్గనంటే ధీమా కమ్యూనిస్టులకు మాత్రమే ఉంది. సుదీర్ఘకాలానికి అది తప్పక సాధ్యమవుతుంది. భారత సరిహద్దులపై దాడిచేస్తున్న కమ్యూనిస్టు చైనా సేనలు, కరువుకాటకాలతో మరో సంవత్సరం పొడిగించిన చైనా పంటలు (భారతదేశంలో 'పంట' కనీసం ప్రజల కడుపునైనా నింపుతున్నది), ఈ అంశాలతో భారత కమ్యూనిస్టు పక్షం తీవ్రమైన కష్టాలకు గురి అయ్యింది.''

# భారతదేశానికి 3 లక్షలబేళ్ల అమెరికన్ పత్తి విక్రయం

## ఒప్పందంపై ఢిల్లీలో సంతకాలు

న్యూఢిల్లీ, మార్చి 9 : భారత దేశానికి 3 లక్షల బేళ్ళ అమెరికా పత్తి సరఫరా చేసేందుకు అమెరికా—భారతుల మధ్య శనివారం వడంబడిక జరిగింది. అమెరికా ''పబ్లిక్ లా 480' చట్టం క్రింద ఈ ఒడంబడిక జరిగింది.

ఇప్పుడు జరిగిన ఈ ఒప్పందంవల్ల వచ్చే పత్తి భారతదేశం పత్తి నిల్వలనుపెంచి, ధరలను అదుపు చేసేందుకు తోడ్పడుతుందంది. గత సంవత్సరం భారతదేశంలో అసాధారణంగా పత్తి ఉత్పత్తిలో కొరత ఏర్పడటంవల్లనే పత్తిధరలు విపరీతంగా పెరిగిపోయాయి. ఇండియాకు దిగుమతిఅయ్యే ఈ పత్తి సాధారణ వ్యాపారపు దిగుమతులకన్నా అధికంగానే ఉంటుంది. 1962 (అమెరికా ఆర్థిక సంవత్సరం) నాటికి ఈ దిగుమతులు 4.2 లక్షల బేళ్ళకు తక్కువ వుండదు.

ఈ ఒడంబడిక ప్రకారంపైన మనదేశంలో అమెరికా రాయబారి శ్రీ ఎల్స్‌వర్త్ బంకర్ కేంద్ర ప్రభుత్వ ఆర్థికశాఖ కార్యదర్శి శ్రీ ఎల్. కె. ఝా సంతకాలు చేశారు. తమ పదవీ విరమణ లోపల శ్రీ బంకర్‌చేసే చివరి ఒడంబడిక ఇదే కావచ్చు.

ఈ ఒప్పందం ప్రకారంవచ్చే ప్రతి విలువ సుమారు 33.6మిలియన్ల డాలర్లకు తక్కువకాదు. (అంటే రు. 16 మిలియన్ల) ఇదికాక సముద్రంపైన రవాణా భర్తులకుగాను 1.5 మిలియన్ల డాలర్లు అవుతుంది.

గత సంవత్సరం మే లో వాషింగ్టన్‌లో శ్రీ పాటిల్ ఒప్పందమువలే ఈ పబ్లిక్ లా 480 క్రింద ఐన ఒప్పందాలకు గూడా రూపాయల్లోనే దిగుమతుల ధరను చెల్లిస్తారు.

మనం చెల్లించబోయే ధనంలో కొంత భారత ఆర్థికాభివృద్ధికిగాను ఉచితంగా 7 కోట్ల రూపాయలు తిరిగి ఇస్తారు. ఇంకో 7 కోట్ల రూపాయలపై 4% వడ్డీతో దీర్ఘకాలిక ఋణంగా వుంటుంది. 85 లక్షల రూపాయలు అమెరికా భారత సంయుక్త యాజమాన్యంలో మనదేశంలోవున్న ప్రయోగాలు నస్థలకు అప్పుగా కేటాయిస్తారు. ఇంకా 1.75 కోట్ల రూపాయలకు భారతదేశంలో అమెరికా చేస్తున్న పనులకు వినియోగిస్తారు.

అంటే ఈ ఒప్పందం ప్రకారం తేలిన విలువ ధనం 1369 మిలియన్లు డాలర్లను అప్పులు గ్రాంటుల్లా సమానంగా విభజించారన్నమాట.

## భారత్ మంగోలియా సాంస్కృతిక ఒప్పందం

### నూఢిల్లీలో సంతకాలు

న్యూఢిల్లీ, మార్చి 9 : భారత్—మంగోలియా ప్రజా రిపబ్లిక్‌ల మధ్య ఉన్న ప్రస్తుత స్నేహాన్ని పటిష్టం చేసి శాస్త్రీయ విద్య, సంస్కృతి రంగాలలో ఇతోధిక సహకార అవగాహనలను పెంపొందించుకోటానికి ఉభయ ప్రభుత్వాలు ఒక ఒడంబడికపై సంతకాలు చేశాయి.

ఈ ఒప్పందం రీత్యా ఉభయ ప్రభుత్వాలు శాస్త్ర, విద్య, ఆరోగ్యం, క్రీడలు, కళలు తదితర రంగాలలో సన్నిహిత సహకారాన్ని ప్రోత్సహిస్తాయి.

1. కళాకారుల సంస్కృతివేత్తల, ఆచార్యుల, విద్యావేత్తల, విద్యార్థుల మార్పిడి.
2. విద్య సంస్కృతి రంగాలలో ప్రదర్శనలు. సంగీత, నాటక, సినిమా ప్రదర్శనలు పరస్పరం ఏర్పాటు చేయటం.
3. ఒక దేశపు పుస్తకాలు, మేగజైన్లు మరొక దేశానికి పంపటం, పుస్తకాల భాషాంతరీకరణ.
4. సినిమాలు, వార్తాచిత్రాలు, గ్రామఫోను రికార్డులు, ఫొటోలు, శాస్త్రం, కళలకు సంబంధించిన పుస్తకాలు మార్చుకోవటం.
5. వ్యాయామ, క్రీడా బృందాలను ఒక దేశం నుండి మరొక దేశానికి పంపటం.

ఈ పద్ధతుల ద్వారా సంస్కృతీ సంబంధాలను ప్రోత్సహిస్తారు.

# నదీజలాల సమస్యపై ఢిల్లీ ప్రతిపాదనలు

## కేంద్రమంత్రి అధ్యక్షాన త్వరలో రాష్ట్రప్రతినిధుల సమిష్టి సమావేశం

న్యూఢిల్లీ, మార్చి 10 : నదీ జలాల సమస్య పరిష్కారానికి కేంద్రం,అంధ్ర, మైసూర్, మహారాష్ట్ర ప్రభుత్వాలకు కొన్ని ప్రతిపాదనలు చేసి ఉన్నదని, మహారాష్ట్ర నీటి వనరులమంత్రి శ్రీ శంకర్ రావ్ చవన్, నిన్న యిక్కడ పార్లమెంటులోని మహారాష్ట్రసభ్యుల సమావేశంలో చెప్పినట్లు తెలుస్తున్నది. ఈ ప్రతిపాదనలపై మహారాష్ట్రప్రభుత్వం తన అభిప్రాయాన్ని యింకా తెలియచేయవలసి. ఆ విధంగా తెలిపిన తరువాత. కేంద్ర నీటివనరులు విద్యుచ్ఛక్తి శాఖమంత్రి రాష్ట్ర ప్రభుత్వంతో చర్చలు జరుపుతారనీ అయన చెప్పారు.

పిమ్మట యీ సమస్యకు ఒక పరిష్కారమార్గాన్ని సాధించటానికి యీ రాష్ట్రాల ప్రతినిధులతో ఒక సమష్టి సమావేశాన్ని ఏర్పాటుచేయటం జరుగుతుందన్నారు.

# 'కామన్‌వెల్తులో బ్రిటన్ ఆధిక్యత?'

## రాజ్యసభలో భూపేష్ గుప్తా ప్రశ్న

న్యూఢిల్లీ, మార్చి 9 : లండన్ విమానాశ్రయంలో భారత ప్రధానిని కలుసుకోడానికి బ్రిటిష్ ప్రధాని మాక్మిలన్ వెళ్ళలేదని నేడు రాజ్యసభలో కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ భూపేష్‌గుప్తా ఆరోపించారు.

ఇతర కామన్వెల్తు ప్రధానులను కూడా విమానాశ్రయంలో బ్రిటిష్ ప్రధాని కలుసుకోలేదు. కామన్‌వెల్తు దేశాలకన్న బ్రిటన్ ఆధిక్యతేమిటి ? అని శ్రీ గుప్తా ప్రశ్నించారు.

గౌరవనీయుడు దీనికంత బాధపడవలసిన అవసరం లేదని చైర్మన్ డాక్టర్ రాధాకృష్ణన్ బదులు చెప్పారు.

## కనీసమజూరీల చట్టం

న్యూఢిల్లీ, మార్చి 9 : నేడు రాజ్యసభలో కనీస మజూరీ చట్టం 1948 సవరణ బిల్లును కార్మికశాఖ ఉపమంత్రి శ్రీ అబిద్ అలి ప్రవేశ పెట్టారు.

కనీస మజూరీ చట్టం క్రింద ఏ ఉద్యోగానికైనా మజూరీ నిర్ణయించేందుకు పెట్టిన ఒక సంవత్సరం గడువును తీసివేయుటకు ఈ బిల్లు ఉద్దేశింప బడింది.

కనీస మజూరీల నిర్ణయపు పని ఫలానా గడువులో పూర్తిచేయాలని ఇకముందు ఉండదు కాబట్టి మజూరీ నిర్ణయ గడువనే ప్రశ్నే లేదని బిల్లు ప్రవేశ పెట్టేందుకు వివరించబడిన కారణములలో పేర్కొన్నారు. కేంద్ర రంగాలలోను, రాష్ట్ర రంగాలలోను ఈ చట్టం ఉద్యోగాలన్నిటికి వర్తింపజేసే సమస్యను ప్రస్తుతం పరిశీలించవలసి ఉంది.

ప్రారంభ వేతన నిర్ణయానికి గడువు పెట్టడం పూర్తిగా తీసివెయ్యాలని క్రిందటి సంవత్సరం కనీస వేతన సంఘ సలహా బోర్డు (కేంద్ర) సిఫార్సు చేసింది.

ఈ చట్టం కిందకు వచ్చే ఉద్యోగాలలో మజూరీ విషయంలో తగాదా ఉన్నప్పుడు గాని, ట్రిబ్యునల్ తీర్పులు అమలు జరుపుతున్నప్పుడు గాని కనీస మజూరీలను నిర్ణయించటం కాని సంస్కరించుటకు కాని వీల్లేకుండా సవరణ బిల్లులో ఏర్పాటు ఉంది.

# రాష్ట్రపతి ఇనుము ఉక్కు కోటాలు

## ఆదివారం నాడు కేంద్రమంత్రితో ముఖ్యమంత్రి సంప్రతింపులు

హైదరాబాద్, మార్చి 10: మన రాష్ట్రంలోని పారిశ్రామికవాడలకూ, చిన్నపరిశ్రమలకూ ఇనుము, ఉక్కు కోటాల కేటాయింపును గురించి కేంద్రపరిశ్రమల మంత్రి శ్రీ మనూభాయ్‌షాతో తాము రేపు ఆదివారం నాడు ఇక్కడ మాట్లాడనున్నట్లు ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య ఇవ్వాళ శాసనసభలో చెప్పారు.

ప్రశ్నల కాలంలో శ్రీ ప్రసన్న కోటయ్యకు ప్రత్యుత్తరంగా, ఈ విషయమై రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధులతో చర్చించదలిచినట్లుగా కేంద్రమంత్రి తెలిసివున్నారని కూడా శ్రీ సంజీవయ్య అన్నారు.

ఈ విషయమై ప్రశ్నను వేసిన శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు (క) కు జవాబుగా ముఖ్యమంత్రి రాష్ట్రం కోటానుంచి ఉక్కును తీసుకొనే ఏకంపనికి గానీ, ఫ్యాబ్రికేటరుకుగానీ 1500 టన్నులు లేక అంతకంటే ఎక్కువ ఉక్కును మూడేండ్లు ఈ మధ్య ఎన్నడూ ఇవ్వలేదని చెప్పారు.

మరికొన్ని అనుబంధ ప్రశ్నలకు ముఖ్యమంత్రి ఈ నిబంధంగా ప్రత్యుత్తరమిచ్చారు. ప్రభుత్వం ప్రయివేటు కంపెనీలనుంచికూడా ఉక్కును కొంటోంది, ప్రాథమికుల పనికి అంతరాయం కలగకుండా చూసేందుకే ఇట్లా కొంటున్నాము.

బొగ్గు, ఇనుము వ్యాపారంచేసేవారు మొత్తం 188 మంది వుంటే వారిలో ఇద్దరికి పెద్దయ్యల్లు కులాలకు చెందినవారు.

మదనపల్లిలో ఒక రిజిస్టర్డు సాక్షి సును, నిజామాబాదు, మహబూబ్ నగర్‌లో ఒక్కొక్క సాక్షిస్టునూ నియమించటానికి కేంద్ర ప్రభుత్వం తీర్మానించినట్లు తెలిసివున్నారని కూడా శ్రీ సంజీవయ్య అన్నారు.

ఈ విషయమై ప్రశ్నను వేసిన శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు (క) కు జవాబుగా ముఖ్యమంత్రి రాష్ట్రం కోటానుంచి ఉక్కును తీసుకొనే ఏకంపనికి గానీ, ఫ్యాబ్రికేటరుకుగానీ 1500 టన్నులు లేక అంతకంటే ఎక్కువ ఉక్కును మూడేండ్లు ఈ మధ్య ఎన్నడూ ఇవ్వలేదని చెప్పారు.

మరికొన్ని అనుబంధ ప్రశ్నలకు ముఖ్యమంత్రి ఈ నిబంధంగా ప్రత్యుత్తరమిచ్చారు. ప్రభుత్వం ప్రయివేటు కంపెనీలనుంచికూడా ఉక్కును కొంటోంది, ప్రాథమికుల పనికి అంతరాయం కలగకుండా చూసేందుకే ఇట్లా కొంటున్నాము.

బొగ్గు, ఇనుము వ్యాపారంచేసేవారు మొత్తం 188 మంది వుంటే వారిలో ఇద్దరికి పెద్దయ్యల్లు కులాలకు చెందినవారు.

మదనపల్లిలో ఒక రిజిస్టర్డు సాక్షి సును, నిజామాబాదు, మహబూబ్ నగర్‌లో ఒక్కొక్క సాక్షిస్టునూ నియమించటానికి కేంద్ర ప్రభుత్వం తీర్మానించినట్లు తెలిసివున్నారని కూడా శ్రీ సంజీవయ్య అన్నారు.

## ఇనుము-ఉక్కు కంట్రోలరు అంగీకరించారు

నిగూఢమకాలు ఇంకా జరగలేదు. ఆర్థిక స్తోమతు మెండలైన అర్హులు కలవారందరి దరఖాస్తులూ సమంగా పరిశీలించబడతాయి.

## కంట్రోల్డు కమ్మోడిటీల డైరెక్టరుపై ఆరోపణలు

కంట్రోల్డు కమ్మోడిటీల డైరెక్టరు [illegible] విచారణ జరగవలసిన ఆరోపణలేవీ లేవని ముఖ్యమంత్రి ఒక ప్రశ్నకు జవాబు ఇచ్చారు. ఇప్పుడు ఆ పదవిలో వున్నవారికి పైగా కొంతకాలం క్రితం దర్యాప్తు విషయమేనా జరిగినదా అన్న అనుబంధ ప్రశ్నకు, పై ప్రశ్న వేస్తే జవాబు చెప్పగలుగుతాము అని ముఖ్యమంత్రి సమాధాన మిచ్చారు.

# అస్సాం స్థితిపై బెంగాల్ తీర్మానం

## సుప్రీంకోర్టులో ప్రస్తావించ తగిందికాదని కేంద్రం అభిప్రాయం

షిల్లాంగ్, మార్చి 9 : బెంగాలీ భాషా కల్లోలాల నందర్భంగా అస్సాంలో [illegible] దిన పరిస్థితిపై పెట్టెంబరు 2 వ తేదీన బెంగాలు శాసనసభ చేసిన తీర్మానాన్ని సుప్రీంకోర్టుకు నివేదించాలని అస్సాం శాసనసభ అభ్యర్థనను భారత ప్రభుత్వం నిరాకరించింది.

బెంగాల్ శాసనసభ అస్సాం పరిస్థితిపై తీర్మానించటం పొరుగు రాష్ట్ర వ్యవహారాలలో జోక్యం కలుగజేసుకోవటమేనని అస్సాం శాసనసభ భావించి కేంద్ర ప్రభుత్వాన్ని [illegible] విధంగా అభ్యర్థించింది.

కేంద్ర దేశీయాంగ శాఖ ఈ అభ్యర్థనకు సమాధానమిస్తూ "ఈ విషయం సుప్రీంకోర్టులో ప్రవేశించతగినది కాదు" అభిప్రాయపడింది.

దేశీయాంగశాఖ సమాధానాన్ని [illegible] అస్సాం శాసనసభ సమావేశంలో శ్రీ మహేంద్రమోహన చౌదరి పదవి [illegible] చారు.

# స్థానంకు ఢిల్లీ ఆంధ్రుల సన్మానం

ఢిల్లీ, మార్చి 6 : సంగీతవిద్వాంసుడు [illegible] నరసింహారావుకు దక్షిణభారత [illegible] సమాజ్యారు సన్మానం జరిపారు. సన్మాన సభకు కేంద్ర ఉపమంత్రి శ్రీ [illegible] ఎన్. మూర్తి అధ్యక్షత వహించారు. సమాజ అధ్యక్షులు శ్రీ ఆకెళ్ల అమ్మణరావు, శ్రీయుతులు స్థానం, వ్యాయమూర్తి పి. రాజమన్నార్, ఆర్. బి. రామకృష్ణంగారు సభావేదికపైకి ఆహ్వానించారు. శ్రీ ఆకెళ్ల రామం శ్రీ స్థానంకు స్వాగతవచనం సమర్పించారు.

శ్రీ స్థానం నరసింహారావు తమకు అందిన సన్మానానికి కృతజ్ఞత తెల్పుతూ [illegible] అన్నారు : లోకం నాకు గురువు, లోకమంచే నేను నేర్చుకున్నాను, నేర్చుకుంటూనే లోకరీతి కనుగుణంగా లోకంలోని మంచి చెడ్డలు, లోతుపాతులు తెలిసి నటించిన నటుడు ఎప్పుడూ రాణిస్తాడు అన్నారు.

శ్రీయుతులు బి. ఎన్. మూర్తి, ఆర్. రామకృష్ణంరాజు ప్రభృతులు ప్రసంగించారు.

సమాజ్యా కార్యదర్శి శ్రీ టి. వి. రాజేంద్రరావు గత మూడు సంవత్సరాల సమాజ్యా అభివృద్ధినిగూర్చి వివరించగా సమాజ్యా కార్యదర్శి వందనసమర్పణతో సభ ముగిసింది.

* * *

దక్షిణభారత నటీనటసమాజ్యా [illegible] వర్గం ఇటీవల సమావేశమై ఏప్రిల్ 7, 8, 9 తేదీలలో సంగీత నృత్య నాటకోత్సవాలు జరపాలని డా. రాధాకృష్ణ, శ్రీయుతులు ఎన్. వెంకట్రామయ్యర్, బెజవాడ గోపారెడ్డి, శ్రీమతి కమలా చటోపాధ్యాయలు అభ్యర్థించాలని తీర్మానించారు.

# యాదగిరిలో వ్యావసాయక ప్రదర్శన

నల్గొండ, మార్చి 6 : యాదగిరి లక్ష్మీ నరసింహస్వామి జాతర సందర్భంలో రాష్ట్ర ప్రభుత్వ సమాచారశాఖవారు ఇటీవల వ్యావసాయిక పారిశ్రామిక ప్రదర్శనాన్ని ఏర్పాటు చేశారు.

ఈ ప్రదర్శనంలో ప్రాజక్టులు, పథకాలు విడి విడిగా ప్రదర్శింపబడ్డాయి. నాగార్జునసాగర్, మూసీ ప్రాజక్టు తదితరాల ని

# సహకారశాఖ వ్యవహారాలపై అసెంబ్లీలో అనేక అడ్డుప్రశ్నలు

## పశ్చిమగోదావరిజిల్లా మార్కెటింగ్ సంస్థ నామినేషన్లపై హైకోర్టుతీర్పుప్రసక్తి

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాదు, మార్చి 10: సహకారపద్దుపై చర్చకు సహకారశాఖామంత్రి శ్రీ కళ్యారి చంద్రమౌళి సమాధానం ఇస్తుండగా ప్రతిపక్షనాయకుడు శ్రీ పి. సుందరయ్య పెక్కుసార్లు అడ్డుప్రశ్నలు లేవదీశారు. పశ్చిమగోదావరి జిల్లా సహకార మార్కెటింగ్ సంఘ పాలకవర్గ సభ్యుల నియామకాలపై హైకోర్టు తీర్పుప్రసావన వచ్చింది.

తరువాత శాసనసభ సహకార పద్దుక్రింద రు18478800లను ఆమోదించింది. అనేక కోతతీర్మానాలను నిరాకరించింది. అసలు పద్దును ప్రతిపక్షం కోరికపై వోటుకుపెట్టగా 107 మంది అనుకూలంగాను 18 మంది వ్యతిరేకంగాను వోటుచేశారు.

### చర్చకు మంత్రిజవాబు

అంతకుముందు చర్చకు సమాధానమిస్తూ శ్రీ చంద్రమౌళి ఇలా అన్నారు: "సహకారం అనేది చాలా విస్తృతమైన విభాగం దీనికి పరిశ్రమల, రెవెన్యూ వగైరా శాఖలతో చాలా సంబంధం వున్నది. సహకార శాఖలో ఏవో కొన్ని లోపాలు, తప్పులు వుండవచ్చు. సభ్యులు కాస్త ఉదారంగా వ్యవహరించాలి, సంఘాల రిజిస్ట్రేషన్, ఋణాల మంజూరులలో అలస్యాలు జరుగవచ్చు. అలాగే ఆకాంట్లు ఆడిటింగులో కూడా జాప్యం తప్పదు. అసలు ఈ ఆడిటింగు సిబ్బంది కొరత ఏర్పడింది. పైగా హైదరాబాదు పై పోలీసు చర్య సందర్భంలో తెలంగాణాలోని కొన్ని సంఘాల రికార్డులు పోవటం జరిగింది. కనుక ఇలాగే ఇతర శాఖలలో కూడా పొయినవేమో ఎవరికి తెలుసు? పోలేపోయి వుండవచ్చు"

"ఖమ్మంజిల్లా సహకార కేంద్ర బ్యాంకు రిజర్వుబ్యాంకు ఆదేశాలను, ఉపనిబంధనలను, పాటించలేదు. పైగా పరిపాలనలో కూడా కొన్ని లోపాలున్నాయి. అందువల్ల బ్యాంకుపై చర్య తీసుకోవలసి వచ్చింది."

శ్రీ పి. సత్యనారాయణ (క్రమ్యూ): ఇలాంటి లోపాలేవున్న ఇతర బ్యాంకులన్నీ ఇలాగే రద్దుచేస్తూన్నారా?

మంత్రి: అన్ని బ్యాంకులను, సంఘాలను రద్దుచేయడం సాధ్యం కాదు. కొన్ని చిక్కు లుండవచ్చు. బ్యాంకును రద్దుపరచాలని నేను ఎన్నడూ సూచించలేదు. బ్యాంకు వ్యవహారాలు దర్యాప్తు చేయమని రిజిస్ట్రారును కోరాను. దర్యాప్తు అనంతరం ఫైలు నాదగ్గరకు వస్తుందనే నేను భావించాను. కనీసం ఆ ఫైలు దళారులైనా వస్తుందనుకున్నాను. అందుచేతనే శ్రీ సుందరయ్య నన్ను కలుసుకున్నపుడు తుది ఉత్తర్వులు జారీచేసేముందు ఆయనతో సంప్రతిస్తానని మాటిచ్చాను.

శ్రీ సుందరయ్య: వస్తుందని మీగు అనుకున్నా. అనుకోక పోయినా, తుది నిర్ణయం చేసేముందు ఫైలు మీకు అందజేయమని అడగలేక పోయారా?

శ్రీ చంద్రమౌళి: పరిస్థితి వివరించాను. ఫైలు దాదగ్గరకు రాలేదు కనక శ్రీ సుందరయ్యతో సంప్రతించలేకపోయింది.

శ్రీ సుందరయ్య: నేను శాసనసభ్యునిగా మీ ముందు ఒక ప్రతిపాదన పెట్టాను.

తగు విచారణ జరిపి, ఆ బ్యాంకు నిర్వాహకులకు సంజాయిషీకి తగు అవకాశాలను ఇప్పించి ఆ తరువాతనే మీరు నిర్ణయం చేయాలని కోరాను. మీరు అలా చేస్తామని హామీ నివ్వలేదా? ఆ వాగ్దానాన్ని ఉల్లంఘించడం న్యాయమా?

మంత్రి: నేను చెప్పవలసింది చెప్పాను. పరిస్థితి ఇది. నేను మరొక అభిప్రాయంలో వున్నాను. అది తప్పు అయితే కావచ్చు.

తరువాత మంత్రి భద్రాచలం అర్బన్ బ్యాంకు విషయం మాట్లాడుతూ ఆ బ్యాంకులో బకాయిలు విపరీతంగా వున్నాయని, కొంతమందికి ఋణాలు మంజూరు చేయడంలేదని, మొదలైన గారు చెప్పినదానికి మీరు ఏమంటారు? ఆ పత్రాన్ని బల్లపై పెడితారా?

మంత్రి: నాదగ్గర తీర్పు ప్రతిలేదు. కావాలంటే అది అందిన మిన్నుట పంపుతాను. అప్పుడు కావాలంటే చర్చించవచ్చు. నేను చెప్పేదంతా తీర్పు పూర్తిగా మాడకపోతే వినుర్నులకు పూనుకోవద్దని సభ్యులకు నువని.

శ్రీ సుందరయ్య: నాదగ్గర తీర్పు ప్రతి వున్నది. మాకు కాపీ రాగా లేనిది, ప్రభుత్వానికి ఇంకా ఎందుకు రాలేదు? తీర్పు అన్వేషణ జనరల్ దగ్గర వుంటుంది. అందువల్లనే ఆయన అందులోంచి భాగాలను చదివింపంపారు. మంత్రి తమకు అనుకూలమైనవాటిని చదవడం సమంజసంకాదు.

మంత్రి: మావద్దవుంటే ఇక్కడ పెట్టండి. అందునుంచి అన్నీ ఉల్లేఖించవచ్చు.

శ్రీ సుందరయ్య: కాపీ ఇప్పుడు ఇక్కడ నాదగ్గరలేదు. నేను మాత్రం ఒకటే చెపుదాను. రిజిస్ట్రారు నామినేషన్లు చేయడానికి, ఇతరుల ప్రమేయం వున్నదని, ఆయన స్వతంత్రంగా వ్యవహరించ లేదని, హైకోర్టు తీర్పులో వున్నదా లేదా?

శ్రీ చంద్రమౌళి: ఇతరుల ప్రమేయం అంటే ప్రభుత్వమే అని ఎక్కడ వున్నది?

శ్రీ పి. సత్యనారాయణ: అంతే కదండీ మరి! రిజిస్ట్రారును పలుకుబడి ద్వారా వశంచేసుకోవాలంటే, పైవారు చేయాలని గాని క్రింద సబార్డినేట్సు చేయలేరు గదా?

ఈ విషయమై మరికొంతసేపు చర్చ జరిగింది. ఇరుపక్షాలకు చెందినసభ్యులు ఆక్షేపణలు లేవదీశారు.

అధ్యక్షులు శ్రీ చంద్రమౌళిని తమ ప్రసంగం కొనసాగించ నివ్వండని అన్నారు.

మంత్రి మాట్లాడుతూ, తన శాఖలో లోపాలు వుంటే సరిదిద్దడానికి తాము సర్వదా సిద్ధమేనని, అయితే సభ్యులు అన్ని విషయాలను, పూర్తిగా అవగాహన చేసుకుని ఆ తరువాత విమర్శకు పూనుకుంటే భావ్యంగా వుంటుందని అన్నారు.

ఇంతలో శ్రీ సుందరయ్య మరలలేచి, కొంత ఉద్రేకంగా ఇలా అన్నారు.

"అధ్యక్షా! నాకు మీనుంచి రక్షణ కావాలి. మంత్రి మళ్లీ అదేమాట అంటున్నారు. సభ్యులు పూర్తిగా, చదవకుండానే విమర్శలు చేస్తున్నారనడం సభ్యులకు "మోటివ్స్"ను ఆపాదించడంఅవుతుంది. నిజానికి తీర్పు పూర్తిగా చదువనిదేమీ కాదు. మంత్రియే.

శ్రీ చెంగల్వరాయనాయుడు లేచి మంత్రి సభ్యులకు ఉద్దేశాలు ఆపాదించ లేదని, అందువల్ల శ్రీ సుందరయ్య ఎందుకు మాట్లాడుతున్నారని అధ్యక్షులను అడిగారు.

శ్రీ సుందరయ్య తమ ఆక్షేపణపైన మాట్లాడుతున్నామని అన్నారు.

శ్రీ చెంగల్వరాయనాయుడు: నేను కూడా ఆక్షేపణపైనే మాట్లాడుతున్నాను.

శ్రీ సుందరయ్య: అది సరే. నేను మీతో మాట్లాడటంలేదు.

ఈ సమయంలో అధ్యక్షులు ఇక ఈ విషయమై చర్చ పొడిగించవద్దని, తీర్పుకు ప్రస్తావనలేకుండా వుండాలని అన్నారు.

శ్రీ సుందరయ్య: మంత్రిగారి ప్రసంగంలో సభ్యులను న్యూనపరిచే ధోరణి వుంది. ఆయన కూకు మోటివ్స్ ఆపాదిస్తున్నారు.

అప్పుడు మంత్రి శ్రీ చంద్రమౌళి లేచి కొంత ఉద్రేకంగా ఇలా అన్నారు.

"సభ్యులకు, సభకు, అగౌరవంగా మాట్లాడే వాడిని నేను కాను. గత ఎన్నేళ్లలో ఎన్నడూ అలా చేయలేదు."

నీ శాఖలో లోపాలుంటే వాటిదిద్దుబాటుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తాను.

తరువాత వోటింగు జరిగింది.

# 1963 అక్టోబర్‌కు రాష్ట్రం అంతటా సమాజవికాస కృషి

## మీడతల రంగారెడ్డి వెల్లడి: నీటివనరుల నిర్వహణ బాధ్యత అప్పగింతపై వివరణ

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 10: ఆంధ్రప్రదేశ్‌లో సమాజవికాస కార్యక్రమాలు అమలు ప్రారంభమైనప్పటి నుంచి 1960 డిసెంబర్ వరకు ప్రజలు ధనరూపంలో చేసిన సహాయం ఆరుకోట్ల 21 లక్షల రూపాయలని, ప్రభుత్వం పెట్టిన ఖర్చు 16 కోట్ల 42 లక్షలని ప్రణాళికామంత్రి శ్రీ మీడతల రంగారెడ్డి నేడు శాసనసభలో వెల్లడించారు.

సమాజ వికాసాభివృద్ధి ప్రణాళికలు, జాతీయ విస్తరణ సేవాపథకాలు, స్థానిక అభివృద్ధి కార్యక్రమాలు-వీటికి రు34,19,5300 రూపాయల గ్రాంటుకు డిమాండును ప్రతిపాదించిన సందర్భంలో ప్రణాళికామంత్రి శ్రీ రంగారెడ్డి పై విషయాలు వెల్లడి చేశారు.

ఆయన ఇంకా యిలా అన్నారు: "సమాజ వికాస పథకంలో మొత్తం భారతదేశంలో ఆంధ్రది అగ్రస్థానం.

1959-60 లో సమాజవికాస కృషిని రాష్ట్రం వారీ కేంద్ర సమాజ వికాస, సహకారశాఖ అంచనా వేసింది.

తొమ్మిది అంశాలలో ఆంధ్రకు అగ్రతాంబూలం, నాలుగు అంశాలలో ద్వితీయస్థానం సంపాదించింది.

కృషి సమీక్ష 26 అంశాలకింద జరిగింది. పంథొమ్మిదింటిలో అఖిలభారతి సగటు సాధనలను తెలుపునాదు మించింది.

ఏడింటిలోమాత్రం మనం వెనుకపడ్డాము.

1960 నవంబర్ లో పంచాయతీ రాజ్య ప్రథమవార్షికోత్సవం జరిగినప్పుడు ప్రజోపయోగానికిగాను 254 లక్షల రూపాయలు ఖర్చు కాగల 9000 కార్యక్రమాలు తలపెట్టబడినవి.

ఇందులోంచి ప్రజల వాటాయే 85 లక్షలు దాకా వుంది.

మొత్తం 445 బ్లాకులలోను ప్రస్తుతం 328 బ్లాకులు పనిచేస్తున్నవి.

### 1963 అక్టోబర్‌కు మొత్తం రాష్ట్రంలో సమాజవికాస కార్యక్రమాలు అమలు కాగలవు.

ప్రజాస్వామ్య వికేంద్రీకరణలో కూడా ఆంధ్ర ముందడుగు వేసివున్నది.

మహారాష్ట్ర, గుజరాత్, బీహార్, ఒరిస్సావంటి రాష్ట్రాలనుంచి విజ్ఞానార్జన బృందాలు మన రాష్ట్రానికివచ్చి విషయసేకరణ చేశారు. కొన్ని పార్లమెంటు సభ్యుల బృందమూవచ్చి అధికార వికేంద్రీకరణ ఎలా జరుగుతున్నదో పరిశీలించారు.

### రాజస్థాన్‌కు ఆంధ్రబృందం

జిల్లా పరిషత్తుల అధ్యక్షులు ముగ్గురు, పంచాయతీసమితుల అధ్యక్షులుముగ్గురు, అధికారులు ముగ్గురు-వీరిని ఒక ప్రతినిధి వర్గంగాచేర్చి రాజస్థాన్‌లో పంచాయతీ రాజ్య పరిశీలనకు ఆంధ్రప్రభుత్వం పంపింది.

శ్రీ బల్వంతరాయ్ మెహతా అధ్యక్షతన ప్రభుత్వస్థాయిలో 'వాల్యూ యేడన కమిటీ' నెలకొల్పేందుకు ప్రభుత్వం నిర్ణయించింది.

సమాజవికాస కార్యక్రమాలలోను, అనుబంధ కార్యకలాపాలలోను సిబ్బందికి తర్ఫీదు యివ్వడం గురించి, స్థానిక సంస్థలకు ఆర్థికసదుపాయాలు సమకూర్చడం గురించి మంత్రి తన ప్రసంగక్రమంలో ప్రస్తావించి ఈ రంగాలలో కూడా ఘనమైన అభివృద్ధి సాధించబడింపన్నారు.

వచ్చే ఏప్రిల్ ఒకటవతేదీనుంచి చిన్న నీటివనరుల రక్షణ వినియోగ బాధ్యతలను రెవిన్యూ శాఖనుంచి జిల్లా పరిషత్తులకు, పంచాయతీ సమితులకు మార్చడానికి ప్రభుత్వం నిర్ణయించిందని ఆయన చెప్పారు.

1961-62 లో వివిధ కార్యక్రమాల కేటాయింపులగురించి క్రింది వివరాలను మంత్రి జెల్లడించారు:

సమాజవికాసాభివృద్ధి కార్యక్రమం: బ్లాకులు-3,51,31,600 రూపాయలు.

సంవృద్ధి సాధక ప్రణాళికలు: రూ. 27,99,500 లు.

జాతీయ విస్తరణ సేవా కార్యక్రమాలకు వుంచబడిన సిబ్బందిపై ఏటా అయ్యేఖర్చు రూ. 78,59,300 లు.

భారతప్రభుత్వం ప్రోద్బలంపై నిర్వహించబడుతున్న శిక్షణ పథకాల వ్యయం. రూ 1,29,000 లు.

స్థానికాభివృద్ధి కార్యక్రమాలకు, రూ 80,00,000 లు.

స్థానికాభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించినంతవరకు వాటి ఖర్చులో సగం భారతప్రభుత్వం భరిస్తుందని, తక్కువది ప్రజలు, స్థానిక సంస్థలు, రాష్ట్ర ప్రభుత్వం భరాయించవలసి వుంటుందని మంత్రి శ్రీ మీడతల రంగారెడ్డి అన్నారు.

రావల్పిండి, మార్చి 8: వాడకందారుల శ్రేయస్సు నిమిత్తం ఇనుము, ఉక్కు, మందులు, టైర్లు, ట్యూబులు, పాలడబ్బాలు, టైపురైటర్లు, మరో మూడు రకాల వస్తువుల దిగుమతికి జనరల్ లైసెన్సు విధానాన్ని వర్తింపజేస్తూ పాకిస్తాన్ ప్రభుత్వం నేడు ప్రకటన చేసింది. తొమ్మిదిట్లలో ఇలా చేయడం ఇదే మొదటిసారి.

# కోటంరాజుకు కాంగ్రెస్ పార్లమెంటరీపార్టీ జోహార్లు

న్యూఢిల్లీ, మార్చి 11: భారతదేశం బానిసత్వంలో వున్నప్పుడు బ్రిటిష్ పాలకులకు పక్కలో బల్లెంలావున్న "కలంవీరుడు" శ్రీ కోటంరాజు రామారావు మృతికి కాంగ్రెస్ పార్లమెంటరీపార్టీ గాఢసంతాపాన్ని వెలిబుచ్చుతూ నిన్న ఒక తీర్మానం ఆమోదించింది.

సభ్యులు తలవంచి, నిమిషంసేపు నిశ్శబ్దత పాటించడంద్వారా "తలవంచని జర్నలిస్టు"కు ప్రశాంత్యంజలి ఘటించారు.

### రామారావు మృతికి రైల్వేవారి బాధ్యత

### లోక్‌సభలో విరామ తీర్మానం

న్యూఢిల్లీ, మార్చి 10: సుప్రసిద్ధ పత్రికా రచయిత శ్రీ కోటంరాజు రామారావు రైలు ప్రయాణంలో దుర్మరణం పాలవడంగురించి నేడు లోక్‌సభలో లేబడిన విరామ తీర్మానంపై పరిశీలన వచ్చేసోమవారంవరకు వాయిదాపడింది. ప్రమాదకారణాలు గురించి పూర్తి వివరాలను రైల్వేశాఖ తెలుసు కొంటున్నందువల్ల ఈనిర్ణయం జరిగింది.

శ్రీ రామారావు ప్రయాణంచేస్తున్న రైలుపెట్టెలోని అలారంగొలుసు నామ్‌కేవాస్తేగా వుండడం తీర్మాన ప్రతిపాదనలో విమర్శించారు. చాలా మంది సభ్యులు విరామతీర్మానం అందజేశారు.

పనిచెయ్యని గొలుసుపెట్టి రైల్వేవారు నేరమునదగిన నిర్లక్ష్యం వహించారని ఒకసభ్యుడు విమర్శించారు.

భోగట్టా తీస్తున్నామని భారత రైల్వేల ఉపమంత్రి చెప్పగా తీర్మాన పరిశీలనను 13 వ తేదికి సభాపతి వాయిదావేశారు.

## అంత్యక్రియలు

### గోదావరి, కృష్ణలలో అస్థి నిమజ్జనం

పాట్నా, మార్చి 10: ఆంగ్లపత్రికా రచనారంగంలో రాజుగా పేరొందిన వారిలో ఒకరైన శ్రీ కోటంరాజు రామారావుగారి భౌతికదేహానికి నేడిక్కడ పవిత్రగంగానదీతీరంలో అంత్యక్రియలు జరుపబడినవి. వారి పెద్దకుమారుడు శ్రీ ప్రతాప్ అంత్యక్రియలు జరిపారు. త్రివేణి సంగమంలో అస్థికలు కలిపేందుకు రాత్రి అల్లాహాబాద్‌కు బయలుదేరారు.

శ్రీ రామారావుగారు ఒకప్పుడు కోరుకొన్నవిధంగా వారి అస్థులు లక్నో వద్ద గోమతిలోను, దక్షిణ భారతంలో గోదావరి, కృష్ణ నదులలో కూడా కలుపుతారు.

శ్రీ రామారావు పాట్నా నుంచి ఢిల్లీకి రైలులో ఐదుతూ ప్రమాదవశాత్తూ రైలునుండి పడిపోయారని, లోటుప్రయాణికులు మన భారత రైలు గొలుసు లాగినా పురోగతిలో పడిన అది ఆగలేదని ఇంతకుముందు వార్తలు అందినవి.

### పత్రికా రచయితల పుష్పాంజలి

శ్రీ రామారావుగారి భౌతిక కాయాన్ని "సెర్చ్‌లైట్" పత్రికా కార్యాలయంనుంచి స్థానిక పత్రికా రచయితలు ఊరేగింపుగా తీసుకొని వెళ్ళారు. స్థానిక పత్రికల తరఫున, వార్తాసంస్థల తరఫున బీహార్ వర్కింగ్ జర్నలిస్టుల సంఘం తరఫున పుష్పమాలలు వారి దేహంపై వుంచబడినవి.

శ్రీ రామారావు పత్రికా రచయిత, సంపాదకుడు మాత్రమే కాదు. అనేక మంది యువ రచయితలను, సంపాదకులను తయారు చేసిన పంతులుగారు. ఆయన కలం విదజల్లిన విజ్ఞాన ధారదేశమంతటా సజీవ స్రవంతిగా ప్రవహిస్తున్నదనడానికి దేశంలోని అనేక పత్రికలలో పనిచేస్తున్న వారి శిష్యులే ప్రబల దనిరృవం.

### రాజ్యసభలో విచార ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 10: రాజ్యసభ నేడు శ్రీ కోటంరాజు రామారావు మృతికి విచారం వెల్లడించింది. ఆయన ఇదివరలో కొంతకాలం ఈ సభ సభ్యుడుగా వున్నారు.

సభాధ్యక్షుడు డాక్టర్ రాధాకృష్ణన్ శ్రీ రామారావు విషాద మరణం గురించి ప్రస్తావించగా సభ్యులంతా ఒక నిమిషం సేపు మౌనంగా లేచినిలబడి తమవిచారం ప్రకటించారు.

సభాధ్యక్షుడు రాధాకృష్ణన్ ఇట్లా అన్నారు. ఇదివరలో ఈ సభ సభ్యుడైన శ్రీ కోటంరాజు రామారావు విషాదపరిస్థితులలో మృతిచెందారన్న సంగతిని సభవారి దృష్టికి తీసుకువస్తున్నాను. ఆయన పాట్నానుంచీ లక్నో వెడుతూండగా రైలులోనుంచి పడిపోయారనీ తర్వాత ఆయన మృతకళేబరాన్ని తీసుకువెళ్లారనీ తెలిసింది. 1952 నుంచి '54 వరకు ఆయన ఈ సభలో సభ్యునుగా వున్నారు. సభా కార్యకలాపాలలో ఎక్కువగా పాల్గొంటూ అనుపూర్వమైన విషయ విశేషజ్ఞతో, అధికారయుతంగా ప్రసంగిస్తూ వుండేవారు. పత్రికా రచనను చేపట్టి దానిని ఒక వృత్తిగాకాక జీవితపరమావధిగా పెట్టుకొన్నారు. 'స్వరాజ్య' 'సేపల్ హెరాల్డ్' 'సెర్చ్‌లైట్'మున్నగు పత్రికలకెన్నిటికో సంపాదకత్వంవహించారు. జీవితాంతంవరకూకూడా ప్రజా సమస్యలలో ఆసక్తికలిగి, ఏ పత్రికలోనూ పనిచేయనప్పుడుకూడా వివిధ పత్రికలకు వ్యాసాలు వ్రాస్తూండేవారు. ఆయన మృతివల్ల పత్రికా రచనా ప్రపంచానికేకాక, దేశపు ప్రజాహిత జీవితానికికూడా గొప్పలోటువేర్పడింది.

జవుళి పరిశ్రమపట్ల ప్రభుత్వవిధానం

# దేశంలోని లక్షలాది చేనేత పనివారలకు హానికరం

## ప్రగడ కోటయ్య విమర్శ

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 10: భారతప్రభుత్వం అనుసరిస్తున్న జవుళి విధానం దేశంలోని లక్షలాది చేనేతపనివార్లకు హానికరమైనది అని శాసనసభ కాంగ్రెస్‌పార్టీ కార్యదర్శి శ్రీ ప్రగడ కోటయ్య నేడు తీవ్రంగా విమర్శించారు.

ఆంధ్ర శాసనసభలో నేడు సహకార పద్దుపై మాట్లాడుతూ శ్రీ ప్రగడ కోటయ్య యిలా చెప్పారు: "మూడవ ప్రణాళికలో అన్నిరంగాల కేటాయింపులను పెంచారు. కాని చేనేత పరిశ్రమ కేటాయింపును మాత్రం పెంచలేదు. ద్వితీయ ప్రణాళికలో వలెనే మూడవ ప్రణాళికలో కూడ రు. 32 కోట్లు మాత్రమే కేటాయించారు. చేనేత పరిశ్రమ విషయంలో కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌పట్ల అశ్రద్ధ చూపుతున్నది. మూడవ ప్రణాళికలో చేనేత పరిశ్రమకుగాను మద్రాసు రాష్ట్రానికి రు. 7 కోట్లు కేటాయించారు. ఆంధ్రప్రదేశ్‌కు రు. 5.4 కోట్లు మాత్రమే లభించింది. కేంద్ర ప్రభుత్వ ధోరణి యిలా వుండగా, రాష్ట్ర ప్రభుత్వ పద్ధతి సానుభూతికరంగా లేదు. ఈ దాదాపరిణుకు, తృతీయప్రణాళిక మొదటి సంవత్సరం (61-62)లో చేనేత పరిశ్రమకుగాను రు. 90 లక్షల ఖర్చును కేంద్రం ప్రతిపాదించింది. కాని రాష్ట్ర ప్రభుత్వం రు. 78 లక్షలు మాత్రమే ప్రతిపాదించింది. ఇందువల్ల రాష్ట్ర చేనేతపరిశ్రమ 10 నుండి రు. 12 లక్షల వరకు కోల్పోయింది. పైగా తృతీయ ప్రణాళికలో చేనేత పరిశ్రమ కేటాయింపును రు. 40 కోట్లకు పెంచవచ్చని అనుకుంటున్నారు. అట్లా పెంచితే ఆంధ్రప్రదేశ్‌కు మరో రు. 10 లక్షలు లభ్యమవుతుంది. ఈ పరిస్థితుల దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్‌లో చేనేత పరిశ్రమకు ఎక్కువ కేటాయించి వుండాల్సింది."

చేనేత పరిశ్రమశాఖ నిర్వహణకుగాను రు. 3.65 లక్షలు ఖర్చవుతున్నది. ఈ ఖర్చును రాష్ట్ర ప్రభుత్వమే భరించాలి. చేనేతపరిశ్రమ కేటాయింపులో చేర్చరాదని శ్రీ కోటయ్య సూచించారు.

జవుళి విధాన విషయమై రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి నివేదనను తెల్పాలి. రిచేటు యిచ్చేందుకుగాను యిచ్చే సబ్సిడీని చేనేత పరిశ్రమాభివృద్ధి పథకాలను అమలు జరిపేందుకు వుపయోగిస్తే బాగుంటుంది. రిచేట్లను దుర్వినియోగ పరచిన సందర్భాలు కూడా వున్నవి. చేనేత సహకార సంఘాలకు డబ్బు యివ్వడానికి రాష్ట్ర కేంద్ర సహకార బ్యాంకును నెలకొల్పాలని, శ్రీ ప్రగడ కోటయ్య విజ్ఞప్తి చేశారు. కోఆపరేటివ్ సబ్‌సిడీ స్టోర్స్ జిల్లాలు డిప్యూటి తహసీల్దార్ జిల్లాల స్థాయికి పెంచాలని ప్రభుత్వాన్ని కోరారు.

### సహకార సేద్యం

సహకార వ్యవసాయాన్ని శ్రీ వి. రాజగోపాలనాయుడు వ్యతిరేకించారు. సహకార వ్యవసాయ సంఘాల సభ్యులైన రైతులు ముఖ్యమైన యాజమాన్య అనుభవ హక్కులు కోల్పోతారని శ్రీ నాయుడు చెప్పారు. సహకార వ్యవసాయ సంఘాలక్రింద ఎకరాలో పండే పంటకంటే స్వతంత్రంగా రైతులు ఎక్కువ పండిస్తున్నారన్నారు.

ప్రభుత్వం పరిపాలనలో పక్షపాతం వహిస్తున్నదని శ్రీ నాయుడు విమర్శించారు. "శ్రీ సంజీవరెడ్డిముఖ్యమంత్రిగా వున్నప్పుడు చిత్తూరుజిల్లా సహకార కేంద్రబ్యాంకు రద్దుచేయబడింది. అప్పటికి యింకా (బ్యాంకు) అధ్యక్షుని ఎన్నికే జరుగలేదు. శ్రీ సంజీవరెడ్డి వర్గానికి చెందిన సభ్యులకు మెజారిటీ లేకపోవడమే కారణము. సంజీవరెడ్డి వర్గానికి చెందినవారు 5 మంది అయితే వ్యతిరేకులు 12 మంది వుండినారు. అదేవిధంగా చిత్తూరు జిల్లాలో సహకార చక్కెర ఫాక్టరీల స్థాపనను ప్రోత్సహించే కొందరు రు. 10 లక్షలు వసూలుచేశారు. 19 నెలలో రు. 60 వేలు మాత్రమే వసూలుచేసి రు. 40 వేలు ఖర్చుచేసిన మరొక డైరెక్టర్ల మండలికి అప్పటి ప్రభుత్వం అనుమతి యిచ్చింది.

భూతనఖా బ్యాంకు యిచ్చే ఋణాలపై తీసుకునే వడ్డీరేటును తగ్గించాలి. ఎక్కువమంది స్త్రీలను సహకార సంఘాల్లో చేర్చుకునేందుకు చర్యలు తీసుకోవాలి" అని శ్రీ రాజగోపాలనాయుడు చెప్పారు.

ప్రాథమిక సంస్థల నమోదు విషయంలోను, ఋణసహాయం మంజూరు చేసే విషయంలోను అనవసరమైన ఆలస్యం జరుగుతున్నదని శ్రీ బసవ మానయ్య పేర్కొన్నారు. అనుభవ్కు వరం వదలుకొని, చాపలు నేయాలనే వుద్దేశముతో కొందరు యాచకులు ఆరు మాసాలక్రితం సహకార సంఘం నమోదుచేశారు. నేటివరకు ఎంత ప్రయత్నించినా ఆ సంఘానికి ఋణ సహాయం లభించలేదని ఆయనచెప్పారు.

నిజమైన వ్యవసాయ దారులకు మాత్రమే భూమి యిచ్చేవిధంగా కొల్లేరు ప్రాంతంలోని వ్యవసాయ కార్మిక సహకార సంఘాలను పునర్వ్యవస్థీకరించాలని శ్రీ యస్. కె. బి. కృష్ణమాచారమ్ (కాం) సూచించారు.

సహకారశాఖ నిర్వహణలో రాజకీయ జోక్యంలేకుండా చేయాలని శ్రీ జి. జగన్నాథరాజు (కా) కూడ విజ్ఞప్తిచేశారు. పశ్చిమ గోదావరి మార్కెటింగ్ సొసైటీకేసును వుదహరించారు.

శ్రీ పాల వెంకటసుబ్బయ్య, శ్రీమతి పి. వాణీ రమణారావుగార్లు సహకార సేద్యంను బలపరధారు. సహకార వ్యవసాయశాఖలో అధికార వికేంద్రీకరణ జరగాలని శ్రీ వెంకటసుబ్బయ్య సూచించారు. గిరిజనులకు ఎక్కువ సహకార వ్యవసాయ సంఘాలను ప్రారంభించాలని శ్రీమతి వి. రమణారావు విజ్ఞప్తి చేశారు.

శ్రీ పుత్సల సత్యనారాయణ చర్చను సమీక్షిస్తూ "సహకారశాఖ నిర్వహణ సరిగాలేదని, ఈ శాఖకు సంబంధించిన వ్యవహారాల్లో కొంతమంది అనవసరంగా జోక్యం చేసుకుంటున్నారని" తీవ్రంగా విమర్శించారు.

ఖమ్మం సహకార కేంద్రబ్యాంకు రద్దుని శ్రీ సత్యనారాయణ పేర్కొని ప్రభుత్వం పక్షపాతము చూపుతున్నట్లు ఇందువల్ల తెలుస్తున్నదన్నారు.

# విజయవాడ, బందరు చుట్టుపట్ల వందకుపైగా పోలియో కేసులు

## వ్యాధి ప్రబలకుండా కట్టుదిట్టాలు: ఆరోగ్యశాఖ డైరెక్టర్ హామీ: గుంటూరుజిల్లాకుకూడా వ్యాప్తి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విజయవాడ, మార్చి 10: విజయవాడలో 87 మందికి, బందరులో 87 మందికి పోలియో వ్యాధి (పిల్లలకువచ్చే ఒకరకమైన పక్షవాతం) సోకిందనీ, యిదియీ ప్రాంతంలో ప్రబలకుండా టీకాలు మందు పంపే ఏర్పాటు చేస్తున్నామనీ ఆంధ్రప్రదేశ్ ప్రజారోగ్యశాఖ డైరెక్టర్ శ్రీ సి. ఆర్. నాయుడు తెలియజేశారు. ఈ వ్యాధిని అరికట్టటానికి ప్రభుత్వం తగు చర్యలు తీసుకుంటున్నదనీ ప్రజలు ఆందోళన పొందనవసరం లేదనీ ఆయన అన్నారు. శ్రీ నాయుడు హైదరాబాదు నుంచి యీ ఉదయం యిక్కడికి వచ్చి పరిస్థితి స్వయంగా పరిశీలించారు.

శ్రీ నాయుడు యింకా యిలా చెప్పారు. "హైదరాబాదు ప్రభుత్వ ఆస్పత్రిలో 250 టీకాల మందుగొట్టాలు (వాక్సిన్ ట్యూబులు) ఉన్నాయనీ, వీటిలో సగం విజయవాడ పురపాలక సంఘానికి, మిగతా సగం బందరు జిల్లా వైద్యశాఖాధికారికి తక్షణమే పంపే ఏర్పాటు చేస్తున్నాను. బొంబాయి నుంచి మరో 300 టీకా మందుగొట్టాలు, హైదరాబాదులోని మందుల ఏజంట్ల ద్వారా యింకో 400 గొట్టాలు తెప్పించదలచాము. వీటిలో 200 మందు గొట్టాలను గుంటూరుజిల్లా వైద్యశాఖాధికారికి పంపుతాము.

కృష్ణాజిల్లాలో విజయవాడ, పటమట, పెద్దూరు, కోలవెన్ను, నున్న, లూరు, గుడివాడ, పామర్రు, నిడమర్రు, మొదలైన గ్రామాల్లో యీ వ్యాధి వ్యాపించింది. ముఖ్యంగా బందరు రోడ్డు ప్రక్క గ్రామాల్లో అధికంగా ఉంది.

విజయవాడలో 26 మందికి, చుట్టుపట్ల గ్రామాల్లో 61 మందికి బందరులో 12 మందికి, అక్కడి పరిసరగ్రామాల్లో 25 మందికి యీ వ్యాధి సోకింది.

జగ్గయ్యపేట నందిగామ తాలూకాల్లో గుంటూరు పరిసర గ్రామాల్లో వ్యాధి యిప్పుడిప్పుడే సోకుతోంది. శ్రీనాయుడు యిక్కడినుంచి బందరు వెళ్లారు.

తెలంగాణాలో యీ వ్యాధిని నోటిఫైడ్ వ్యాధిగా యివరకే ప్రభుత్వం ప్రకటించిందనీ, యిప్పుడు ఆంధ్రప్రాంతంలో గూడా దీనిని ఆ విధంగా ప్రకటించవలసినదిగా ప్రభుత్వానికి సిఫార్సుచేస్తానని ప్రజారోగ్య శాఖ డైరెక్టరు చెప్పారు.

నోటిఫైడ్ వ్యాధిగా ప్రకటిస్తే తమ వద్దకు వచ్చిన యీ వ్యాధిగ్రస్తుల వివరాలను వైద్యులు, ప్రభుత్వానికి, పురపాలక సంఘానికి తెలియజేయవలసి ఉంటుంది.

ప్రజారోగ్యశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డా. వి ప్రహ్లాద్ నిన్న యిక్కడికివచ్చి, పట్నంలోని వైద్యులను కలుసుకొని వ్యాధినివారణ తెలుసుకున్నారు. ఉయనకు పురపాలక సంఘ ప్రజారోగ్య శాఖాధికారి శ్రీ నరసింహమూర్తి తోడ్పడ్డారు.

### గుంటూరులో మెట్రిక్ పరీక్షల కేంద్ర

వాలేరు, మార్చి 7: రానున్న మెట్రిక్ పరీక్షలకు, గుంటూరు కేంద్రంగా ఎంచుకున్న విద్యార్థులకు, గుంటూరులోని హిందూ కళాశాలకు బదులు, ఆంధ్రా క్రిస్టియన్ కళాశాలలో పరీక్షలు జరుగనున్నాయని ఆంధ్రవిద్య విద్యాలయ రిజిస్ట్రార్ శ్రీ కె. వి.గోపాలస్వామి ప్రకటిస్తున్నారు.

# రైల్వేలలో ఉన్నతాధికారులసంఖ్య తగ్గించాలి

## లోక్‌సభలో సభ్యుల సూచన

న్యూఢిల్లీ, మార్చి 9: రైల్వే పరి

## కావలెను

ఈ క్రింది పట్టణాలలో ఆంధ్రపత్రిక, సచిత్ర వారపత్రిక, భారతులను వారి స్వంత బాధ్యతపై విక్రయించుకొనుటకు న్యూస్ బాయిస్లు కావలెను.

| ఊరు. | జిల్లా. |
|---|---|
| గుడివాడ | కృష్ణా |
| కావలి | గుంటూరు |

మేనేజరు,
ఆంధ్రపత్రిక.



హైదరాబాద్, మచిలీపట్టణం, ఏలూరు, రాజమండ్రి, బెజవాడ, గుంటూరు, నెల్లూరు, మద్రాసు, బెంగుళూరు, మదనపల్లి, పిలుపు ననుసరించి రాగ!

మీ జబ్బులకు
కవిరాజ్
పండిట్ దుర్గా
దత్త శర్మ
వైద్య
వారి స్వహస్తాలతో
సంప్రదించండి.

1. హైదరాబాదు: 10వ తేదీ (ఉ॥ 10 నుండి 1; సా॥4 నుండి 7) తాజ్ మహల్ హోటల్, కింగ్ కోఠీరోడ్, ఫోన్ 5591.
2. మచిలీపట్టణం: ప్రతినెల 11 వ తేదీ (ఉ॥ 9-00 నుండి మ॥ 12-30) ఇంద్రభవన్ హోటల్. ఫోన్: 16.
3. ఏలూరు: ప్రతినెల 11 వ తేదీ (సా॥ 3-00 నుండి 6 గం॥ వరకు॥) వసంత్ మహల్ లాడ్జ్, ఫోన్: 90-ఎ.
4. రాజమండ్రి: ప్రతినెల 12 (ఉ॥ 7-30 నుండి సా॥ 3-00 వరకు) శాంతి నివాస్. ఫోన్: 22-ఎ.
5. బెజవాడ: ప్రతినెల 13-వ తేదీ (ఉ॥ 7-30 నుండి మ॥ 8 గం॥ల వరకు) కెల్కం హోటల్, సుమతి బిల్డింగ్స్, గాంధీనగర్, ఫోన్: 286.
6. గుంటూరు: ప్రతినెల 13 (సా॥ 4-0 నుండి 7-00 వరకు) ఉడెన్ శ్రీకృష్ణ భవన్, స్టేషన్‌రోడ్డు. ఫోన్: 181.
7. నెల్లూరు: ప్రతి నెల 14-వ తేదీ (ఉ॥ 7-30— 10-30) హోటల్ అజంతా, ట్రంక్ రోడ్. ఫోన్: 100.
8. మద్రాసు: ప్రతినెల 14 వ తేదీ సా॥ 4 నుండి 7-00) 15 వ తేదీ (ఉ॥ 7-30 నుండి 10-00) 28 వ తేదీ (సా॥ 5 నుండి 7-00); 29 వ తేదీ ఉ॥ 7-30 మ॥12-30వరకు. ఉడ్ లాండ్స్ హోటల్, ఎడ్వర్డు ఎలియట్స్ రోడ్, మైలాపూరు. ఫోన్: 86461
9. బెంగుళూరు: ప్రతినెల 15-వ తేదీ (సా॥ 3—7-00) 16 తేదీ (ఉ॥ 7-30 12-30) 28వ తేదీ (ఉ॥7-30నుండి12-30) మద్రాసు ఉడ్ లాండ్స్ హోటల్, సెం. రసంపంగిటాంక్ రోడ్. ఫోన్: 2161.
10. మదనపల్లి: ప్రతి నెల 19 వ తేదీ (ఉ॥ 10 నుండి 12-30 గం॥లవరకు) అశోక హోటల్.

వేళలు తప్పకుండుటకు వీరు విమానంలో వెళ్లుదురు. క్రింది వ్యాధులకు వీరి విలువైన వైద్యసలహా పొందుటకు పై వేళలను గమనింపుడు. మూలకింఖ, గుండె జబ్బు, మతిభ్రమ, అతిరక్త వ్యాధులు, శ్వేతకుష్ఠు, నరముల బలహీనత, పోదకాలు, భగంధరం, ఉబ్బసం మూర్ఛ, అతిమూత్రం, వాతరోగము, రక్తదోషాలు. మరియు యితర ప్రమాదకరమైన వ్యాధుల కన్నింటికి చూడండి.

Navratna Kalpa Pharmacy.
Jullundur City, (India)


# ఉద్రేకరహితంగా భావాలు పరస్పరం తెలుపుకోవాలి

## అంతర్జాతీయ పరిస్థితిపై చర్చ ప్రారంభిస్తూ శ్రీ నెహ్రూ సూచన

లండన్, మార్చి 8: ఉద్రేకరహితంగాను, సరళంగాను, లక్ష్యం స్పష్టంగా వెల్లడయ్యేట్లుగాను, పరస్పరం భావాలు తెలుపుకోవాలని భారతప్రధాని శ్రీ నెహ్రూ నేడు కామన్వెల్త్ ప్రధానుల సమావేశంలో చర్చను ప్రారంభిస్తూ సూచించారు. సమావేశం అరగంటసేపు జరగింది.

మామూలుగా బ్రిటిష్ ప్రధాని ఈచర్చను ప్రారంభిస్తారు. కాని ఈసారి ఆస్ట్రేలియా ప్రధాయం మార్చారు. శ్రీ మాక్మిలన్ స్వయంగా శ్రీ నెహ్రూను చర్చ ప్రారంభించమని కోరారు. నేటి సమావేశంలో అంతర్జాతీయపరిస్థితిపై క్లుప్తంగా పరిశీలన జరిగింది. పారిస్ సమావేశం విఫలమయ్యాక ప్రాక్పశ్చిమసంబంధాలెలా ఉన్నదీ ప్రస్తావించబడింది.

జాతివివక్షపై దూషణలు వగైరా లేకపోయినా, దాన్నిగురించిన ప్రస్తావన సూచనప్రాయంగా ప్రసంగాలధోరణులలో వినవచ్చింది. 11 మంది ప్రధానమంత్రులు, ఘనా విదేశాంగ మంత్రి ఈ చర్చలో పాల్గొన్నారు. శ్రీ మాక్మిలన్ తనభావాలు వెలిబుచ్చారు. అవి చాలా ఆశాజనకంగా ఉన్నాయట.

నమితివ్యవస్థలో మార్పుల గురించి ప్రస్తావించారు. కాని వివరంగా శుక్రవారం నాడు చర్చిస్తారు. రేపు నిరాయుధీకరణ, అణ్వస్త్రపరీక్షలు చర్చిస్తారు. కాంగో, లావోస్, దక్షిణాఫ్రికా, కామన్వెల్త్ సభ్యత్వము కొనసాగింపునమన్న కూడా రేపు చర్చిస్తారని తెలిసింది.

శ్రీ నెహ్రూ నేడు రాత్రితో 55 నిముషాలసేపు సంభాషించారు. ఉదయపు అల్పాహారసమయంలో శ్రీ నెహ్రూతో శ్రీ అగా ఖాన్ కూడా ఉన్నారు.

# ప్రధాని నెహ్రూతో తన తగాదా

## రాజాజీ వివరణ

అంబాలా, మార్చి 8: "ఇంట్లో అన్నిగదులోనూ దీపాలువెలిగించాలని నే చెప్తాను. కాదు, ఒక్క మధ్యహాల్లోనే వెలగాలంటారు శ్రీ నెహ్రూ. అదే మా ఇద్దరికీ ఉన్న తగాదా. అయినా, మా తగాదా సాగుతుండగా మధ్యలో దీపాలు ఆరిపోవని మాత్రం నా ఆశ" అని స్వతంత్రపార్టీ నాయకులు శ్రీ రాజగోపాలాచారి నేడు ఆర్య మహిళాకళాశాలలో అన్నారు.

ప్రభుత్వం సరిగా నడవటంలేదని, అధికారం ప్రజాస్వామ్యంలో కేంద్రీకృతం కారాదని, అంటూ, అసలు ఈ తగాదాలో విద్యార్థినులు ఏదో ఒక పక్షం వహించటం తమ కంతకంటె ఇష్టంలేదని సూచించారు. తమ గవర్నరుజనరల్ పదవి ప్రస్తావిస్తూ "నిజానికి నేను ఒక వంతెనను. బ్రిటిష్‌వారినీ, భారతదేశాన్ని విడదీసే వంతెనే గాని, కలిపేది కాదు అది. కాని నిజానికి రెండూ వేరు వేర్లు, ఉభయుల సద్భావం ఏమీ చెడిపోలేదు" అన్నారు.

# మటాడీకి సమితిసేనల పునరాగమన ఆవశ్యకత

## కడవుబూకు రాజేశ్వరదయాళ్ లేఖ

ఐక్యరాజ్యసమితి, న్యూయార్క్, మార్చి 8: "మటాడీ, బవానాలకు ఐక్యరాజ్యసమితి దళాలు తిరిగి రావడం అత్యావశ్యకము, అతి ముఖ్యమూ, అని గతి వారంలో అక్కడ జరిగిన సంఘర్షణలలో కాంగోలీ సైనికులచే పట్టుబడిన సమితి సైనికులను విడుదలచేసి, వారి ఆయుధాలు, ఇతర సామగ్రి ఇచ్చివేయడంకూడా అవసరమని కాంగోలో సమితి ప్రత్యేక ప్రతినిధి శ్రీ రాజేశ్వర దయాళ్ కాంగో అధ్యక్షుడు శ్రీ కసవుబూకు వ్రాసిన లేఖలో పేర్కొన్నారు.

మటాడీలో "సమితిదళాలు" వుండడం కాంగోలీ అధికారులకు అభ్యంతరకరం కాదని, సుడాన్ పటాలాలపట్ల ద్వేషభావాలు లేవని సమితిలోని కాంగోలీ ప్రతినిధివర్గం విశదపరచినట్లు తెలుస్తున్నది.

మటాడీ శ్రీకు మరి మూడు వారాలలో సప్లయి నౌకలు చేరవచ్చునని శ్రీ దయాళ్ తన లేఖలో సూచించారు.

సమితి తన కార్యక్రమాలను అమలు పరచడంలో సహకార సద్భావాలతో వ్యవహరించడానికి సిద్ధంగా వున్నదని కూడా ఆయన తెలియజేశారు.

## ఆంధ్ర విశ్వవిద్యాలయం బడ్జెట్:

# 17 లక్షలలోటు; 20 లక్షలన్నా అప్పుచేస్తేతప్ప లాభంలేనిస్థితి

వాల్తేరు, మార్చి 9: ఆంధ్ర విశ్వ విద్యాలయపు సెనెట్ ఇటీవల తాత్కాలిక ఉపాధ్యక్షులు శ్రీ రామలాల్ అధ్యక్షతన సమావేశమై 1960—61 సంవత్సరపు సవరణల బడ్జెటును, 1961—62 సంవత్సరపు రు. 17 లక్షల లోటు బడ్జెటును ఆమోదించింది.

సభా ప్రారంభానికిముందు సెనెట్ సభ్యులు డా. వి. యస్. కృష్ణ మరణంపట్ల సంతాపం తెలుపుతూ, విశ్వ విద్యాలయ ఉపాధ్యక్షులుగా ఆయన చేసిన 12 వీళ్ళ సేవను కొనియాడారు. సభ్యులందరు 2 నిముషాలు మౌనంతో నిలబడ్డారు.

డా. లక్కరాజు సుబ్బారావు బడ్జెటుపై ప్రసంగిస్తూ, సామాన్య పరిపాలనకోసం ప్రభుత్వం ఇస్తున్న గ్రాంటు రు.2,50,000 లు చాలదనీ, వివిధ శాఖల్లో అయ్యే ఖర్చులో పోలిస్తే ఇది చాలాస్వల్పమని అన్నారు. 1961-62 సంవత్సరపు బడ్జెటులో నికరంగా రు. 17,72,585 ల లోటు వుందనీ, దానిని భర్తీ చేసేందుకు నిల్వ ధనపు అకౌంట్లనుంచి రు. 8,50,000, రు. 7,50,000, రు. 3,90,000, రు. 2,34,650 తీసుకోవాలని ఉద్దేశించామనీ అన్నారు. కనీసం రు. 20 లక్షలన్నా అప్పుగా ఇవ్వకపోతే ఇంక బాధ్యతలు నిర్వహించటం కష్టమవుతుంది. ఈ విషయం ప్రభుత్వ ఆర్థిక కార్యదర్శి పాల్గొన్న సభలో వాక్రుచెప్పాం అని కూడా డా. సుబ్బారావు అన్నారు. పరీక్షల ఫీజు కూడా అంతరంగానే వున్నదనీ, మిగులుమండి ధనం తీసుకోవటం వచ్చే సంవత్సరం చాలా తక్కువగా వుండొచ్చని అన్నారు. విశ్వ విద్యాలయ గ్రాంట్లు సంఘం యూనివర్శిటీ కళాశాలకు, అనుబంధ కళాశాలలకు ఇచ్చే ఋణాలు ఇచ్చినవాటినుండి ఐదేళ్ళలోగావూర్తిగా తరిగిపోతుందిఅనికూడాదా.సుబ్బారావుఅన్నారు.(స్వ.వి.)




# పతి కంట్రోల్ తొలగింపు

## సాధ్యపడదని ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 8: ప్రతిపై కంట్రోలును తొలగించాలన్న సూచన కేంద్రవాణిజ్య పరిశ్రమలశాఖ అడిషనల్ కార్యదర్శి శ్రీ డి. యస్. జోషి తిరస్కరించారు.

ఎగుమతుల అభివృద్ధి సలహా మండలి సమావేశంలో మాటాడుతూ, ఈ ఏడాది ప్రతిపంట కాస్త మెరుగే అయినా, వచ్చే ఏడు కూడా బాగా వుంటుందన్న హామీలేదు గనుక వాడకం దాగుల శ్రేయస్సు దృష్ట్యా కంట్రోలు కొనసాగవలసిందేనని తెలిపారు. అయితే ప్రతి ఎగుమతి అధికం చేయడాన్ని గురించి ప్రభుత్వం పరిశీలించగలదన్నారు.

మంత్రి శ్రీలాల్ బహదూర్ శాస్త్రి ప్రసంగిస్తూ ఎగుమతులకు తగు ప్రోత్సాహం గురించే పట్టుబట్టరాదని శాస్త్రి సమస్యకు సిద్ధపడి ఎగుమతులు చేయాలని సలహా ఇచ్చారు. దేశంలో అమ్మకానికి ఉద్దేశించిన సరుకులో కూడా కొంతభాగం ఎగుమతికి కేటాయించాలని లేకపోతే ప్రభుత్వం వారి దిగుమతులలో కొంత కోత విధించక తప్పదని సూచించారు. ఎగుమతులలో ప్రభుత్వ వ్యాపార సంస్థకు మరికొంత వాటా ఇస్తే, తప్పక ఎగుమతులను పెంచగలదని తమ విశ్వాసం వెల్లడించారు.







Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd., by S. Radha Krishna, at the Andhra Patrika Press. 6&7 Thambu Chetty Street, Madras-1 Editor: S. Sambhu Prasad, Phone: Madras. 2544 21747 & Hyderabad 5703.